


# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక




కర్నూలు సంపుటి : 03, సంచిక : 327 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ గురువారం - 30 - జులై - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

### యూపీఏ హయాంలో ఎన్నో

## పేపర్ లీకేజీలు జరిగాయి?

- లోక్‌సభలో నీట్ పేపర్ లీక్ అంశంపై చర్చ
- అన్ని పక్షాలు అంగీకరించాయన్న స్పీకర్?




ఢిల్లి : నీట్ పేపర్ లీక్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంగళవారం లోక్?సభ స్పీకర్? ఓం బిర్లా పేర్కొన్నారు. ఈ అంశానికి సంబంధించిన అన్ని అంశాలపై చర్చకు విపక్షాలు కూడా అంగీకరించాయని అన్నారు. లోక్?సభలో చాలా ముఖ్యమైన బిల్లులపై చర్చ జరగాల్సి ఉందని, కనుక సభ సజావుగా సాగేందుకు సభ్యులు అందరూ సహకరించాలని కోరారు. చర్చకు అవసరమైతే అదనంగా సమయం కేటాయిస్తామని స్పష్టం చేశారు.


**ఎన్ని గంటలైనా చర్చిద్దాం!**

మరోవైపు నీట్ పేపర్ లీక్? అంశంపై ఎన్ని గంటలైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. 6, 8 గంటలు కాదు 10 గంటలైనా చర్చకు సిద్ధమేనని, కానీ సభ సజావుగా సాగడం విపక్షాలకు ఇష్టం ఉండదని పేర్కొన్నారు.

### దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ప్రెసిషన్ ఆంకాలజీ క్యాన్సర్ సెంటర్...

## ఏపీ ప్రభుత్వంతో ఆస్ట్రాజెనెకా ఒప్పందం

- ఏపీ ప్రభుత్వంతో ఆస్ట్రాజెనెకా, ఇతర దిగ్గజ సంస్థల ఒప్పందం
- అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్ ఏర్పాటు
- ఊపిరితిత్తులు, రొమ్ము కేన్సర్ రోగులకు అధునాతన జన్యు పరీక్షలు
- దేశంలోనే తొలిసారిగా ప్రెసిషన్ ఆంకాలజీ విధానం ప్రారంభం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య రంగంలో మరో కీలక ముందడుగు పడింది. అంతర్జాతీయ ఫార్మా, బయోటెక్ దిగ్గజ సంస్థలైన ఆస్ట్రాజెనెకా, స్ట్రాండ్ లైఫ్ సైన్సెస్, క్యూర్ ఏఐ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందంలో భాగంగా, అమరావతిలో దేశంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రెసిషన్ ఆంకాలజీ విధానాన్ని ప్రారంభించనున్నారు. ఈ ఒప్పందం ప్రకారం ఆస్ట్రాజెనెకా ఇండియా, అమరావతిలో 'ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్'ను ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రం ద్వారా ముఖ్యంగా ఊపిరితిత్తులు, రొమ్ము కేన్సర్ రోగులకు అవసరమైన అధునాతన జన్యు పరీక్షలు, బయోమార్కర్ టెస్టింగ్ సేవలను అందిస్తారు. దీనివల్ల కేన్సర్ చికిత్సలో కచ్చితమైన, వేగవంతమైన ఫలితాలు సాధించేందుకు వీలు కలుగుతుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ అందుబాటు ధరల్లో అత్యాధునిక వైద్య సదుపాయాలు తీసుకురావడమే ఈ ఒప్పందం లక్ష్యమని పేర్కొన్నారు. మిగతా..2లో

### ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కోవడంలో

## 'రైతునేస్తం' కీలక పాత్ర:

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




- రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
- రైతు - శాస్త్రవేత్త - అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు.

హైదరాబాద్, జులై 28: రైతు చెంతకు నూతన సాంకేతికతే 'రైతునేస్తం' లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు(మంగళవారం) రైతునేస్తం 100వ ఎపిసోడ్‌ను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది.

### తెలంగాణ టీవీ అవార్డులపై

## ప్రభుత్వం కసరత్తు



- అవార్డులకు పీవీ పేరు పరిశీలన
- సీఎం రేవంత్‌తో చర్చించి తుది నిర్ణయం
- లోగో, కేటగిరీలపై సమీక్ష
- పారదర్శక ఎంపికకు మంత్రి ఆదేశాలు
- బుల్లితెర వర్గాల్లో హర్షం

హైదరాబాద్: తెలంగాణలో టెలివిజన్ రంగానికి ప్రత్యేక గుర్తింపు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బుల్లితెర కళాకారులు, సాంకేతిక నిపుణులను ప్రోత్సహించేలా టెలివిజన్ అవార్డులను ప్రవేశపెట్టే ప్రక్రియ వేగవంతమైంది. ఈ అవార్డులకు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు పెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. మిగతా..2లో

### విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా వారిపై ఏకే

## 7 గురిపెట్టాల్సిన పనేముంది?"

### మోదీ సర్కార్‌పై ప్రియాంక గాంధీ ఫైర్?

- చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం జరగాలి
- కేంద్ర ప్రభుత్వ వైఖరిపై యువత ఆగ్రహంతో ఉన్నారు
- లోక్‌సభలో ప్రియాంక గాంధీ కీలక వ్యాఖ్యలు



ఢిల్లి : నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జీ చేయడంపై కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ మండిపడ్డారు. విద్యార్థులను పోలీసులు లాఠీలతో కొట్టారని, బాష్పవాయువు ప్రయోగించారని, ముఖ్యంగా బాలికల వస్త్రాలు లాగి, అసభ్యంగా, అమానుషంగా ప్రవర్తించారని ఆరోపించారు. జరిగిన అక్రమాలపై పోరాడుతున్న యువతపై పెల్లెట్ గన్స్, ఏకే-47 ప్రయోగించాల్సిన అవసరం ఏమొచ్చిందని

### పదే పదే లీకేజీలు జరుగుతున్నా

## కేంద్రం చోద్యం చూస్తోంది

### లోక్‌సభలో గౌరవ్ గొగోయ్




- పేపర్ లీక్‌పై లోక్‌సభలో ప్రస్తావించిన కాంగ్రెస్? ఎంపీ గౌరవ్ గొగోయ్
- పదే పదే లీకేజీలు జరుగుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తూ ఉండిపోయిందంటూ వ్యాఖ్య
- లీకేజీ నిందితులకు బెయిల్ ఇచ్చిందని ఆరోపణ

## హైడ్రా కమిషనర్‌ను

- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలను సమీక్షిస్తామన్న సీఎం
- హైడ్రా అనేది ప్రభుత్వం తెచ్చిన అతిపెద్ద సంస్కరణ అని వెల్లడి
- ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ

### ఘాటుగా స్పందించిన రేవంత్ రెడ్డి




హైదరాబాద్: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను తక్షణం విధుల నుంచి తప్పించాలంటూ హైకోర్టు వెలువరించిన ఆదేశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ ఉత్తర్వులను సమీక్షిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని,

## టమోటా కిలో రూ.10లోపే..



టమోటా రైతులకు ఈసారి ఆదిలోనే హంసపాదు అన్న పరిస్థితి ఎదురవుతోంది.
ఎన్నో ఆశలతో సాగు చేసిన పంట చేతికొచ్చిన సమయంలో ధరల పతనం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.
గత ఏడాది రూ.30 పైగా పలికిన ధర

అనంతపురం: టమోటా రైతులకు ఈసారి ఆదిలోనే హంసపాదు అన్న పరిస్థితి ఎదురవుతోంది. ఎన్నో ఆశలతో సాగు చేసిన పంట చేతికొచ్చిన సమయంలో ధరల పతనం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మిగతా..2లో

### కుప్పంలో కొనసాగుతున్న నారా భువనేశ్వరి పర్యటన..


## క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ప్రారంభం




- కుప్పంలో రెండో రోజు పర్యటించిన నారా భువనేశ్వరి
- క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ తో పాటు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వైనం
- కుప్పానికి 30 పరిశ్రమలు తెచ్చి వేలాది ఉద్యోగాలు కల్పిస్తామన్న భువనేశ్వరి
- రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడి
- డీఎస్సీపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని వ్యాఖ్య

### 29 వేల రేషన్ దుకాణాలు

## మరింత బలోపేతం



- ఏపీ పౌరసరఫరాల శాఖలో చేపడుతున్న సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం ప్రశంసించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.
- కాకినాడలో ప్రజా పంపిణీ వ్యవస్థలో స్టీమ్ రైస్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.

ఢిల్లీ, జులై 28: ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖలో చేపడుతున్న సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం ప్రశంసించిందని మిగతా..2లో

## హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయి



హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని..
కానీ ప్రజల్లో హైడ్రాపై విశ్వాసం పెరుగుతోందని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు.
రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యతిరేక ప్రచారం జరుగుతోందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు..

హైదరాబాద్, జులై 28 హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని, హైడ్రాపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యతిరేక ప్రచారం జరుగుతోందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మిగతా..2లో

## దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ప్రెసిషన్ ఆంకాలజీ క్యాన్సర్ సెంటర్... ఏపీ ప్రభుత్వంతో ఆస్ట్రాజెనెకా ఒప్పందం

కేవలం వైద్య సేవలే కాకుండా, ఫార్మా, బయోటెక్నాలజీ రంగాల్లో క్వాంటం స్థాయి పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ ఒప్పందంతో ఏపీ ఆరోగ్య, పరిశోధన రంగాలకు కొత్త ఊపు వస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

### హైడ్రా కమిషనర్‌ను తప్పించాలన్న హైకోర్టు..

## ఘాటుగా స్పందించిన రేవంత్ రెడ్డి

ఆ సంస్థను మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా అనేది తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అతిపెద్ద సంస్కరణ అని అభివర్ణించారు. ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియా వేదికగా ఏజెన్సీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. "బతుకమ్మ కుంటను ఆక్రమించింది పేదలా లేక పెద్దలా? ఒక బీఆర్ఎస్ నేత అక్కడ 10 ఎకరాలు కబ్జా చేశారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? గండిపేట చెరువు వద్ద కూల్చివేసినవి సామాన్యుల నిర్మాణాలా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూ కబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. కబ్జాదారులను రక్షించేందుకు భారీగా నిధులు వెచ్చిస్తూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్ కుమార్‌పై 400 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హైడ్రా విషయంలో ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని, ఒక అధికారిని ఎక్కడ నియమించాలన్నది ప్రభుత్వ విచక్షణాధికారమని ఆయన పేర్కొన్నారు. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

## తెలంగాణ టీవీ అవార్డులపై ప్రభుత్వం కసరత్తు

టెలివిజన్ అవార్డు కమిటీ ప్రతినిధులతో మంత్రి సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అవార్డుల లోగో, కేటగిరీలు, పేరుపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ సంస్కృతి, ఆత్మను ప్రతిబింబించేలా లోగో, పేరు ఉండాలని మంత్రి సూచించారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరును అవార్డులకు పెట్టే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అవార్డుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. అందుకు అవసరమైన సమగ్ర మార్గదర్శకాలను త్వరగా సిద్ధం చేయాలని టెలివిజన్ అవార్డు కమిటీ సభ్యులకు ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయంపై బుల్లితెర రంగానికి చెందిన నటీనటులు, సాంకేతిక నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కోవడంలో

## 'రైతునేస్తం' కీలక పాత్ర

సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రైతు - శాస్త్రవేత్త - అధికారుల అనుసంధానానికి దేశంలోనే తొలి డిజిటల్ వేదిక రైతునేస్తమని అన్నారు. 2024 మార్చి 6న ప్రారంభమైన రైతునేస్తం.. నేడు 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. ఇప్పటివరకు 27.30 లక్షల మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరినట్లు వెల్లడించారు. ప్రతి మంగళవారం రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలు సమాధానాలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. ఎల్-నినో సవాళ్లను ఎదుర్కోవడంలో రైతునేస్తం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగుపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయిల్ పామ్, ఉద్యాన, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై దృష్టి సారించాలన్నారు. జులైలో 27 శాతం వర్షపాతం లోటు నమోదైందని వెల్లడించారు. ఆగస్టు 10 ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాల సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లాలకు చెందిన ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

### విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా వారిపై

## ఏకే-47 గురిపెట్టాల్సిన పనేముంది?

విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా అని మోదీ సర్కార్‌ను లోక్‌సభలో నిలదీశారు. "విద్యార్థులపై పెల్లెట్ గన్స్ ఏకే 47 ప్రయోగించాల్సిన అవసరం ఏంటి?విద్యార్థులు ఏమైనా ఉగ్రవాదులా ప్రభుత్వమే దీనికి జవాబు ఇవ్వాలి. విద్యార్థులపై గన్స్? ఎక్కుపెట్టాలని ఎవరు ఆదేశించారు ప్రధాని మోదీనా, హోంమంత్రి అమిత్ షానా ఎవరు ఈ విధంగా ఆదేశించారని దేశమంతా ప్రశ్నిస్తోంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ కాదు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థుల ప్రశ్నలకు జవాబులు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత. దేశ యువత అంటే మీకు ఎందుకంత భయం. ప్రజల గొంతును అణిచివేసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు

## హైడ్రాపై బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయి

ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న సంస్థ హైడ్రా అని, అందుకే సాధారణ ప్రజలు దీనిని స్వాగతిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హైడ్రాకు మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలు నిర్వహించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలకు ప్రజల నుంచి వస్తున్న మద్దతును చూసి కొందరు రాజకీయ పార్టీలు అసహనం వ్యక్తం చేస్తున్నాయని విమర్శించారు. హైడ్రాను అడ్డుకునేందుకు రాజకీయ ప్రయోజనాల కోసమే కొందరు కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి హైడ్రాపై కుట్రలు చేస్తున్నాయన్నారు. కోర్టు వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి గౌరవం ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హైడ్రాకు సంబంధించిన పూర్తి తీర్పు ఇంకా వెలువడలేదని, తుది తీర్పు వచ్చిన తర్వాత ప్రభుత్వం చట్టపరంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రభుత్వం తరపున చెప్పాల్సిన అన్ని అంశాలనూ కోర్టు ముందే వివరిస్తామని, న్యాయ ప్రక్రియను పూర్తిగా గౌరవిస్తామని చెప్పారు. అయితే కోర్టు తీర్పు పూర్తిగా రాకముందే కొన్ని రాజకీయ పార్టీలు, ముఖ్యంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వాస్తవాలు బయటకు వచ్చే వరకూ ప్రజలు పుకార్లను నమ్మవద్దని, అధికారిక సమాచారం ఆధారంగానే స్పందించాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

### విద్యార్థుల నిరసన కేంద్రానికి చెంపపెట్టు..

నీట్ పరీక్ష అనేది కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విద్యార్థుల నిరసనలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వారి ఆకాంక్షలకు చెంపపెట్టులాంటిదని విమర్శించారు. ప్రధాని నివాసం ముందు రాహుల్ గాంధీ చేపట్టిన నిరసనతో ఈ ఉద్యమం మరింత ఉధృతమైందని చెప్పారు. కాంగ్రెస్ చేపట్టిన ఉద్యమాల వల్లే దేశవ్యాప్తంగా నిరసనలు విస్తరించాయని పేర్కొన్నారు. ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకుల్లో 90 శాతం మంది జెన్-జీ యువతేనని శ్రీధర్‌బాబు తెలిపారు. యువత ఆలోచనలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డిదని కొనియాడారు. జెన్-జీతో పోటీ పడే ఆలోచనా విధానం ఆయనకు ఉందన్నారు. రాష్ట్రంలో ఎవరు మంత్రులు కావాలన్నది కాంగ్రెస్ అధిష్ఠానం (ఏఐసీసీ) నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు.

## సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లకు పార్లమెంటరీ ప్యానెల్ సమన్లు- ఆగస్టు 3న హాజరవ్వాలని ఆదేశం

### కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి అధ్యక్షుడు బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే వెల్లడి

ఢిల్లీ : సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల నియంత్రణపై చర్చించేందుకు, ఇన్‌స్టాగ్రామ్‌తో సహా ప్రధాన సామాజిక మాధ్యమాల ప్రతినిధులకు పార్లమెంటరీ ప్యానెల్ సమన్లు జారీ చేసింది. వీరితో పాటు, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (మీవత్), హోం శాఖల అధికారులను ఆగస్టు 3న హాజరు కావాలని ఆదేశించింది. ఈ మేరకు కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి అధ్యక్షత వహిస్తున్న బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే వెల్లడించారు. మహిళలు, పిల్లలు, రైతులు, గ్రామీణులు, కార్మికులు, సాధారణ ప్రజల గోప్యతను ఎలా పరిరక్షిస్తారు? ప్రజా శాంతిభద్రతలను ఎలా నిర్ధారిస్తారు? అనే దానిపై వివరించడానికి మెటా (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్), గూగుల్, ఎక్స్, స్నాప్‌చాట్ ప్రతినిధులకు ప్యానెల్ సమన్లు ఇచ్చిందని తెలిపారు. "2026 ఆగస్టు 3వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఐటీ, కమ్యూనికేషన్ పార్లమెంటరీ కమిటీ మెటా (ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్), , స్నాప్‌చాట్, గూగుల్ సంస్థలను పిలిపించింది. మహిళలు, పిల్లలు, రైతులు, గ్రామీణ ప్రజలు, కార్మికులు, సాధారణ ప్రజల గోప్యతను ఎలా కాపాడతారు? ఈ కంపెనీలు ప్రభుత్వ ప్రజా శాంతిభద్రతలను ఎలా నిర్ధారిస్తాయి? ఈ అంశాలపై సంస్థల ప్రతినిధులను ప్రశ్నిస్తాం." నిశికాంత్ దూబే ఎక్స్‌లో పేర్కొన్నారు. "'సామాజిక- డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు, వాటి నియంత్రణ' అనే అంశంపై ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మీవత్), హోం శాఖ, సామాజిక, డిజిటల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు స్నాప్‌చాట్, గూగుల్, ఎక్స్ (గతంలో ట్విట్టర్), మెటా (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్) ప్రతినిధుల వివరణ ఇస్తారు." అని నోటీసుల్లో పేర్కొన్నారు.

మెటాకు కేంద్రం నోటీసులు

మంగళవారం మెటాకు సంబంధించిన ఒక ఘటన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. పరీక్షా పత్రాల లీక్‌లపై చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ చేసిన వీడియోను ఫేస్‌బుక్ నుంచి కొద్దిసేపు తొలగించి ఆ తర్వాత పునరుద్ధరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి మెటాసంస్థ క్షమాపణలు చెప్పింది. మోదీ వీడియోను ఉద్దేశపూర్వకంగా లేక కంటెంట్ పాలసీ కారణంగానో తొలగించలేదని,

## కుప్పంలో కొనసాగుతున్న నారా భువనేశ్వరి పర్యటన.. క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ప్రారంభం

మొదటి పేజి తరువాయి

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో తన పర్యటనను రెండో రోజు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆమె పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. కుప్పం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, స్విమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ కేంద్రాన్ని, టీఎన్ఎస్ఎఫ్ నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.. క్యాన్సర్ మహమ్మారిపై మహిళల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ఏర్పాటు చేసిన స్విమ్స్ ప్రతినిధులను అభినందించారు. ముందస్తు జాగ్రత్తలు, చైతన్యం ద్వారా క్యాన్సర్ ముప్పు నుంచి మహిళలను కాపాడవచ్చని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కూడా ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని, ముఖ్యంగా తలసీమియా వ్యాధిగ్రస్త పిల్లలకు ఉచితంగా సురక్షితమైన రక్తాన్ని అందిస్తూ అండగా నిలుస్తున్నామని వివరించారు. కుప్పం అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని భువనేశ్వరి అన్నారు. గతంలో




ఇక్కడి నుంచి ఉపాధి కోసం యువత కర్ణాటకకు వలస వెళ్లేవారని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతుందని భరోసా ఇచ్చారు. సీఎం చంద్రబాబు ఒకేసారి కుప్పానికి 30 పరిశ్రమలు తీసుకువచ్చారని, వీటి ద్వారా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం రాజకీయ అంశాలపై మాట్లాడుతూ.. డీఎస్సీ నిర్వహణపై వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆమె వ్యాఖ్యానించారు. కుప్పం ప్రజలు తనను ఎంతో ఆదరిస్తున్నారని, వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## 29 వేల రేషన్ దుకాణాలు మరింత బలోపేతం

మొదటి పేజి తరువాయి

మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కాకినాడలో ప్రజా పంపిణీ వ్యవస్థ(పీడీఎస్)లో స్టీమ్ రైస్ పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. అదనంగా 20 వేల మెట్రిక్ టన్నుల పార్బాయిల్డ్ ధాన్యం సేకరణకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. రేషన్ దుకాణాల ద్వారా 'మీ మార్ట్' కాన్సెప్ట్‌ను అమలు చేయనున్నట్లు తెలిపారు. రైతు బజార్లలో తక్కువ ధరలకు నాణ్యమైన బియ్యాన్ని విక్రయించే కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఏపీ వ్యాప్తంగా స్వర్ణ వెరైటీ బియ్యాన్ని కిలో రూ.40కు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. రేషన్ కార్డుదారులకు 500 గ్రాముల కందిపప్పు అందించే ప్రతిపాదనను కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. పౌరసరఫరాల శాఖకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.281 కోట్ల నిధుల విడుదలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ధాన్యం ట్రాకింగ్‌కు ఆర్ఎఫ్ఐడీ టెక్నాలజీని అమలు చేస్తున్నామని అన్నారు. డిజిటల్ వాలెట్ విధానం ద్వారా సబ్సిడీల పంపిణీకి పైలట్ ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెప్పారు. ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్ల కమిషన్ పెంపునకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 29 వేల రేషన్ దుకాణాలను మరింత బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రంలో బియ్యం ధరల స్థిరీకరణపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. మిల్లర్లతో చర్చలు జరిపామని, ప్రస్తుతం కిలో రైస్ ధర రూ.52 వద్ద ఉండేలా నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ



వెరైటీ రైసును అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## యూపీఏ హయాంలో ఎన్నో పేపర్ లీకేజీలు జరిగాయ్?

మొదటి పేజి తరువాయి



"నేను కాంగ్రెస్?, సమాజ్?వాదీ పార్టీ, డీఎంకే, ఎన్?సీపీ సహా వివిధ పార్టీల నేతలతో మాట్లాడాను. షెడ్యూల్ చేసిన 6 గంటల చర్చను మరో 2 గంటలు పొడిగించి 8 గంటలు చేయడానికి అందరూ అంగీకరించారు. మరింత సమయం కావాలంటే చర్చను ఇంకా పొడిగించడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదు. విపక్షాలు కోరుకుంటే 10 గంటలపాటు చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం."

**కిరణ్ రిజిజు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి**

### అక్రమార్కులకు కఠిన శిక్షలు

ఇకపై పేపర్ లీకేజీలకు పాల్పడిన వారికి కఠినంగా శిక్షించేందుకు "పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు-2026" బిల్లు తీసుకొచ్చామని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్? పేర్కొన్నారు. దోషులకు జైలు శిక్షను 10 ఏళ్లకు పెంచామని, లీకేజీ గ్యాంగ్‌లకు జరిమానాను రూ.1 కోటి నుంచి రూ.10 కోట్లకు పెంచామని చెప్పారు. ఈ కేసుల విచారణకు ప్రత్యేక ఫాస్ట్? ట్రాక్? కోర్టులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదిత బిల్లు చట్టమైతే సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. పరీక్ష పేపర్ లీకేజీలు అరికట్టేందుకు నందన్ నిలేకని ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంతకు ముందు యూపీఏ ప్రభుత్వ హయాంలో ఎన్నో ఎంట్రన్స్? పరీక్షలు, ఉద్యోగ పరీక్షల పేపర్లు లీక్ అయ్యాయని జితేంద్ర సింగ్ గుర్తుచేశారు. 2009, 2011లో ఎన్నో పేపర్ లీక్స్, 2010లో యూపీలో బీఈడీ పేపర్ లీక్?, 2012లో ఎయిమ్స్ ఎంట్రన్స్ పేపర్ లీక్, తమిళనాడులో పీఎస్సీ పేపర్ లీక్? జరిగాయి. క్రమంగా ఇవి వ్యవస్థీకృత నేరాలుగా మారాయి. వీటిని అరికట్టేందుకు 1992, 2010లో కొన్ని ప్రయత్నాలు జరిగాయని, కానీ అవి ఎందుకు ఫలించలేదో ఆనాటి పాలకులే చెప్పాలని జితేంద్ర సింగ్ అన్నారు. ప్రస్తుతం ఎన్?డీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్? బిల్లు అనేది విద్యార్థులు, యువత పట్ల మోదీ సర్కార్?కు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఇది భారత పార్లమెంట్ చరిత్రలోనే నిలిచిపోతుందని అన్నారు. ఉమ్మడి పరీక్ష విధానాన్ని (కామన్ టెస్టింగ్ సిస్టమ్) ఏర్పాటు చేయడానికి గతంలో జరిగిన ప్రయత్నాలను కూడా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రస్తావించారు. 2017లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. "చరిత్రను పరిశీలిస్తే 1992లో మొదటిసారి ఉమ్మడి పరీక్ష కోసం సిఫార్సు చేయడం జరిగింది. 2010లో యూపీఏ పాలనలో ఒక కమిటీ ఏర్పాటు అయ్యింది. కానీ ఆ పని మధ్యలోనే నిలిచిపోయింది. అలా నిలిచిపోయిన పనిని పూర్తి చేసినందుకు మీరు ప్రధాని మోదీని, ఈ ప్రభుత్వాన్ని అభినందించాలి" అని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.

## పదే పదే లీకేజీలు జరుగుతున్నా కేంద్రం చోద్యం చూస్తోంది

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ : లీకేజీ కేసుల విచారణలో ప్రభుత్వం ఉదాసీన వైఖరి ప్రదర్శించిందని, అనేక లీకేజీ కేసుల్లోని నిందితులకు ప్రభుత్వం బెయిలిచ్చిందని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ వ్యాఖ్యానించారు. నీట్ లీకేజీతో 21 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రధాని కనీసం స్పందించలేదని, ఇప్పుడు టాస్క్‌ఫోర్స్ వేశామంటూ ప్రధాని చెప్పడం పట్ల ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. రెండేళ్ల క్రితం కూడా నిపుణుల కమిటీ వేశారని, దానిపై ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. అప్పుడే కఠిన చర్యలు తీసుకుని ఉంటే మళ్లీ లీకేజీ జరిగేది కాదు కదా అని మండిపడ్డారు. రెండేళ్ల క్రితం పబ్లిక్ ఎగ్జామినేషన్స్-యాక్ట్ 2024 పేరుతో బిల్లును తీసుకువచ్చిందని, ఆ సమయంలో బిల్లు ప్రవేశపెడుతూ, ఇదొక చరిత్రాత్మక అడుగని, ఇకపై ప్రశ్న పత్రాల లీకేజీలు జరగవని ప్రభుత్వం పేర్కొందని గొగోయ్? గుర్తుచేశారు. అంతేకాదు, ఈ ఆ బిల్లులో కఠినమైన నిబంధనలను పొందుపర్చామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని దుయ్యబట్టారు. పదే పదే లీకేజీలు జరుగుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తూ ఉండిపోయిందని వ్యాఖ్యానించారు. విద్యను కూడా ఓట్లు సంపాదించే మార్గంగా ఎన్‌డీఏ సర్కారు భావిస్తోందని గొగోయ్ ఆరోపించారు. లోక్‌సభలో యాంటీ- పేపర్ లీక్‌బిల్లుపై చర్చలో గౌరవ్ గొగోయ్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు, 2026పై గొగోయ్ మాట్లాడారు. "దేశంలో జరిగిన పేపర్ లీకేజీల కారణంగా 21 మంది విద్యార్థులు తమ ప్రాణాలను కోల్పోయారు. ఏ మంత్రి హయాంలో అయితే 21



మంది అమాయక పిల్లలు ప్రాణాలు కోల్పోయారో, ఆయన తన పదవికి రాజీనామా చేసి నిన్న పార్లమెంట్‌కు తిరిగి వచ్చినప్పుడు అధికార పక్ష సభ్యులు ఆయనకు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. అదేదో పాకిస్థాన్‌పై యుద్ధం గెలిచి తిరిగి వచ్చిన వీరుడిలా ఆయనకు స్వాగతం పలికారు. క్యాబినెట్ సమావేశంలో పేపర్- సెట్టింగ్, సాల్వింగ్, టెస్టింగ్ సెంటర్ మాఫియా వంటి వాటిని ఎలా నిర్మూలించాలి అనే దానిపై సమగ్రంగా చర్చించడానికి బదులుగా, ప్రధానమంత్రి మోదీ కేవలం ఇన్‌స్టాగ్రామ్‌పై ఎక్కువ దృష్టి పెట్టమని తన కేబినెట్ మంత్రులను ప్రోత్సహిస్తున్నారు."- గౌరవ్ గొగోయ్, కాంగ్రెస్ ఎంపీ

### 'ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్నవారినే వర్సిటీ పదవులు'

ఇక, పదే పదే జరుగుతున్న పేపర్ లీకేజీ ఘటనలపై గౌరవ్ గొగోయ్? తీవ్రంగా మండిపడ్డారు. తరచూ లీకేజీలు జరుగుతున్నా ఎన్‌టీఏ ఛైర్మన్‌ను ఎందుకు తొలగించలేదని ఆయన ప్రశ్నించారు. "ఎన్?టీఏ ఛైర్మన్ గతంలో మధ్యప్రదేశ్ పీఎస్సీ ఛైర్మన్‌గా ఉన్నారు. అంతకుముందు, ఎంపీపీఎస్సీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడూ ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఒక విషయం ఆలోచిస్తే, ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్నవారినే వర్సిటీ పదవుల్లో నియమిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్నవారినే ఔట్‌సోర్సింగ్ పోస్టుల్లోకి తీసుకుంటున్నారు" అని గొగోయ్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.

'విద్యార్థులు లాఠీఛార్జ్‌కు కూడా భయపడలేదు'

మరోవైపు, దేశ రాజధాని దిల్లీలో జరిగిన ఘర్షణల్లో యువకుడు భగత్‌సింగ్ పోరాట పటిమ చూపాడని, తమ భవిష్యత్తు కోసం విద్యార్థులు లాఠీఛార్జ్‌కు కూడా వెరువలేదని గొగోయ్? పేర్కొన్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా యువ శక్తి కదం తొక్కిందని తెలిపారు. పోరాట స్ఫూర్తి చాటిన విద్యార్థి లోకానికి ఆయన ధన్యవాదాలు చెప్పారు. అయితే, జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల పోరాటానికి ఎందరో మద్దతిచ్చారని, మరికొందరు విద్యార్థులకు ఆహారం, ఆశ్రయం ఇచ్చారని పేర్కొన్నారు. కానీ, విద్యార్థులపై ప్రభుత్వం మాత్రం అమానవీయంగా ప్రవర్తించిందని గొగోయ్ విమర్శించారు. విద్యార్థుల తలలపై, మర్మాంగాలపై పోలీసులు కొట్టారని, వారిని అలా చేయమని ఎవరు ఆదేశించారని గొగోయ్ ప్రశ్నించారు. మొత్తానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ డిమాండ్ల మేరకే ఈ బిల్లులో శిక్షలు పెంచారని ఆయన పేర్కొన్నారు.

## టమోటా కిలో రూ.10లోపే..

మొదటి పేజి తరువాయి

సీజన్ ప్రారంభంలోనే పరిస్థితులు తలకిందులు కావడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలోకి పడిపోయారు. పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చేలా కనిపించలేదని కన్నీరుపెడుతున్నారు. కష్టపడి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండాపోతోందని వాపోతున్నారు. చేసేదిలేక పంటను తోటలోనే వదిలేయడం, లేదంటే రోడ్లపక్క పారబోసే దృశ్యాలు నిత్యం కనిపిస్తున్నాయి.

### ఆదిలోనే పతనమైన ధరలు

ఉమ్మడి జిల్లాలో కొన్నేళ్లుగా టమోటా సాగు బాగా పెరిగింది. సాధారణంగా సీజన్ ప్రారంభంలో ధరలు ఆశాజనకంగా ఉంటాయి. దీంతో రైతులు ముందస్తుగా పంట సాగు చేస్తున్నారు. మే, జూన్‌లో ఎండలతో ప్రతికూల పరిస్థితులు ఉన్నా మొక్కలు నాటి సంరక్షించుకుంటున్నారు. దీని వల్ల సీజన్ ప్రారంభంలోనే పంట మార్కెట్‌కు తరలిస్తే మంచి గిట్టుబాటు ఉంటుందని రైతులు భావిస్తున్నారు. కానీ ఈసారి పరిస్థితి తల్లకిందులయింది. దిగుబడి బాగా ఉన్నా.. ధరల పతనంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కంబదూరు, కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం మండలాల్లో ఎక్కువగా సాగు చేశారు.

### నాడు కలకల.. నేడు వెలవెల

గత ఏడాది సీజన్ ప్రారంభంలో కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో కిలో గరిష్ట ధరలు రూ.30 నుంచి రూ.40 మధ్య పలికాయి. 15 కిలో బాక్సుకు రూ.450 నుంచి రూ.600 వరకు లభించింది. ఈ క్రమంలోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు ఈసారి ముందస్తుగానే పంట సాగు చేశారు. ప్రస్తుతం ఆశించిన స్థాయిలో ధరలు లేకపోవడంతో రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి. ప్రస్తుతం కిలో గరిష్ట ధర రూ.10 నుంచి రూ.12మధ్య ఊగిసలాడుతోంది.

### తగ్గిన ఎగుమతులు



ధరలు పతనానికి ఎగుమతులు మందగించడమే ప్రధాన కారణమని వ్యాపార వర్గాలు అంటున్నా యి. ఉమ్మడి జిల్లాలో సుమారు 23వేల హెక్టార్లలో టమోటా సాగులో ఉన్నట్లు సంబంధిత అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఇందులో 20శాతం కోత ద శలో ఉందంటున్నారు. పంట దిగుబడులు ఆశాజనకంగా ఉండటంతో కాయలు మార్కెట్ పెద్ద ఎత్తు న వస్తున్నాయి. అనంతపురం కక్కలపల్లి ప్రైవేట్ మార్కెట్‌కు రోజుకు మూడువేల టన్నులకు పైగానే కాయలు వస్తున్నాయి. కళ్యాణదుర్గం మార్కెట్‌కు కూడా బాగానే వస్తున్నాయి. ఎగుమతులు లేకపోవడం ధరలు లేకపోవడానికి కారణమన్న వాదనలు వినిపిస్తున్నాయి. కోలారు, మదనపల్లి, కలికిరి మార్కెట్‌లోనూ ఇదే పరిస్థితి.

### పారబోస్తున్న రైతులు

టమోటాకు ధరలు లేకపోవడంతో ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల రైతులు పంటను పారబోస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఎకరాకు రూ.లక్ష వరకు ఖర్చుచేస్తున్నారు. కట్టెల మీద సాగుకు మరో రూ.50వేలు అదనంగా అవుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న ధరలతో కనీసం పెట్టుబడుల్లో సగం కూడా రావడం గగనమేనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధరలు లేకపోవడంతో కొంతమంది పంటను తోటల్లోనే వదిలేస్తున్నారు. మరి కొందరు పశువుల మేతకు, రోడ్లపై పారబోస్తున్న ఘటనలు ఇటీవల కళ్యాణదుర్గం, కదిరి ప్రాంతాల్లో కనిపిస్తున్నాయి.

### మంచిరేటు వస్తుందనుకున్నా..

రెండు ఎకరాల్లో పంట సాగు చేశా. ప్రస్తుతం ఐదో కటింగ్ పడింది. 265 బాక్సులు అయ్యాయి. 15 కిలోల బాక్సు రూ.170తో అమ్ముడుపోయాయి. సీజన్ మొదట్లో మంచి రేటు ఉంటుందని ముందస్తుగానే సాగు చేశా. ముందుసారి ఈ సమయంలో ధరలు బాగా పలికాయి. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. కనీసం బాక్సు రూ.250పైనే పలికితేనే పెట్టుబడులు దక్కుతాయి. ఈ రేట్లతో పెట్టుబడులు ఎల్లడం కష్టమే.

చిన్న వీరనారాయణ, రైతు, వేపకుంట, కనగానపల్లి మండలం

### రూ. 300పైగా పలికితేనే గిట్టుబాటు

మూడు ఎకరాల్లో పంట సాగు చేశా. ఎకరానికి రూ.లక్షపైగా పెట్టుబడులు పెట్టాను. ముందుసారి ఈ సయమంలో మంచి రేట్లు పలికాయి. గతంలో మాదిరిగానే రేట్లు ఉంటాయని ముందుగా పెట్టాను. అనుకున్నట్లు జరగలేదు. ఇప్పుడు రెండో కటింగ్ పడింది. 190 బాక్సులు అయ్యాయి. 160 బాక్సులు రూ.140తో..మిగిలినవి, రూ.80తో అమ్ముడుపోయాయి. ముందుముందు ధర వస్తుందేమోనని ఎదురుచూస్తున్నా. కనీసం బాక్సు రూ.300 పలికితేనే లాభం ఉంటుంది. ఖర్చుల రూపంలో రూ.100 పోయినా..మిగులులో పెట్టుబడులు పోనూ కాస్త లాభం చేకూరే వీలుంటుంది.

వీరాంజనేయులు, రైతు, పీటీఆర్ పల్లి, కళ్యాణదుర్గం మండలం

### పెట్టుబడి కూడా చేతికిరాదు

మూడు ఎకరాల్లో టమోటా పంట సాగుచేశాను. సుమారు రూ. 3 లక్షల వరకు పెట్టుబడుల ఖర్చు వచ్చింది. 16 కిలోల టమోటా బాక్స్ మొన్నటివరకు రూ. 200 ధర ఉండేది. ఇప్పుడు చాలా తగ్గిపోయింది. ధరలు ఇలాగే ఉంటే పెట్టిన పెట్టుబడుల ఖర్చు కూడా చేతికి అందుతుందో లేదోనని ఆందోళన చెందుతున్నాం. టమోటా రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.

శివసూర్య
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక

నేషనల్ న్యూస్

గురువారం - 30- జూలై - 2026

## కల్లుదేవకుంట వద్ద
## లారీని ఢీకొన్న బైక్ - ఒకరు మృతి, ఒకరికి గాయాలు



మంత్రాలయం,శివసూర్య, జూలై 29:మంత్రాలయం మండలం కల్లుదేవకుంట గ్రామ శివారులో ఈరోజు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఆస్పరి మండలానికి చెందిన చాకలి రాఘవ ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో రాఘవ సంఘటన స్థలంలోనే అక్కడికక్కడే మృతి చెందారు.బైక్ పై వెనుక కూర్చున్న లాలప్పకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన లాలప్పను అంబులెన్స్ లో ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మంత్రాలయం ఎస్సై మల్లికార్జున తెలిపారు.

## మంత్రాలయంలో సుబుధేంద్ర తీర్థ
## స్వామీజీకి భక్తుల తులాభారం - బెల్లం, పంచదారతో సేవ



మంత్రాలయం,శివసూర్య, జూలై 29:మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి పరమపూజ్య శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీకి గురు పౌర్ణమి సందర్భంగా భక్తులు ప్రత్యేక తులాభార సేవ నిర్వహించారు. బెంగళూరుకు చెందిన భక్తురాలు వీణా బాలాజీ స్వామీజీకి సమాన బరువులో బెల్లం, పంచదారతో తులాభారం సమర్పించారు.సాంప్రదాయం ప్రకారం ముందుగా త్రాసులో ఒక వైపు గురువును కూర్చోబెడతారు. మరో వైపు భక్తులు తమ కోరికలు, మొక్కులు చెల్లించుకునేందుకు ధాన్యం, పండ్లు, బెల్లం, పంచదార, నాణేలు తదితర వస్తువులను బరువు సమానం అయ్యే వరకు వేస్తారు. ఈ సేవతో కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.తులాభార సేవ అనంతరం సుబుధేంద్ర తీర్థ స్వామీజీ వీణా బాలాజీ దంపతులను ఫలమంత్రాక్షతలతో ఆశీర్వదించారు. వారి కుటుంబానికి శ్రీహరి, వాయు, గురురాయల కృప కలగాలని ఆశీర్వచనం అందించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గోవింద నామస్మరణతో మఠ ప్రాంగణం మారుమోగించారు.

## దోపిడీ లేని సమాజం ఎర్పాటు చే య్యాడమే కమ్యూనిస్టు ల లక్ష్యం..... కె.రామాంజనేయులు






మంత్రాలయం,శివసూర్య, జూలై 29: దోపిడీ లే ని సమాజ స్థాపనే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రామాంజనేయులు అన్నారు. బుధవారం మంత్రాలయం లో సీపీఐ జిల్లా స్థాయి రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా విప్లవ పార్టీల ఆవశ్యకత - పార్టీ నిర్మాణం అనే అంశంపై రామాంజనేయులు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నిర్మాత కార్ల్ మార్క్స్ పెట్టుబడిదారీ వ్యవస్థ లో వారికి శ్రామికులే శత్రువులు అన్నారు. పోరాడితే పోయేది ఏ మి లేదు బానిస సంకె ళ్లు తప్ప అన్న నినాదంతో ముందుకు వచ్చారన్నారు. కమ్యూనిస్టు లకు ఆచరణ తోపాటు ఆచరణలో కూడా ఉండాలన్నారు. అనంతరం అధ్యాపకులు భార్గవ్ భారత దేస చరిత్ర సంస్కృతి అన్న అంశాన్ని భోదించారు.వామపక్ష మే ధావి డాక్టర్ బ్రహ్మారెడ్డి వ్యక్తి వికాసము - నాయకుల లక్షణాలు అన్న అంశంపై పార్టీ శ్రేణులకు భోదించారు, అనంతరం సీపీఐ సీనియర్ నాయకులు పి రామచంద్రయ్య జిల్లా నైసర్ గా స్వరూపం - సమగ్రాభివృద్ధి- సీపీఐ వైఖరి అన్న అంశము భోదించారు. ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో కళాకారుల గేయాలు ఆలపించారు. ఈ శిక్షణా తరగతులకు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లె నిన్ బాబు, కార్యవర్గ సభ్యులు జగన్నాధం, మద్దిలేటి శెట్టి,పంపన్న గౌడ్, భాస్కర్ యాదవ్, రంగన్న, రామకృష్ణారెడ్డి, శ్రావణి, చంద్రశేఖర్, శ్రీనివాసులు, సుదర్శన్, కారుమంచి, రాజు,సాబీర్ బాషా, వివిధ ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృత్తికా సంగ్రహణ మహోత్సవం -
## సువర్ణ పల్లకిలో శ్రీ రాయర బృందావనానికి మృత్తిక



మంత్రాలయం,శివసూర్య, జూలై 29:ఆషాడ శుద్ధ పౌర్ణమి పర్వదినాన గురు పూజోత్సవాల్లో భాగంగా మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మృత్తికా సంగ్రహణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో పరమపూజ్య శ్రీ సుబుధేంద్ర తీర్థ శ్రీపాదుల వారు పాల్గొన్నారు. మఠం నుంచి పవిత్ర తుంగభద్రా నది మధ్యలో ఉన్న తులసి వనానికి ఊరేగింపుగా వెళ్లి అక్కడ పవిత్ర మృత్తికను సేకరించారు. ఆ మృత్తికను సువర్ణ పల్లకిలో ఉంచి శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధికి భక్తితో తీసుకువచ్చి, సంప్రదాయం ప్రకారం శ్రీ రాయర బృందావనం పై ఉంచారు. అనంతరం భక్తులు పుష్ప వృష్టి కురిపించి స్వామీజీకి అర్పించారు.చివరగా శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ అనుగ్రహ సందేశం ఇస్తూ భక్తి, ధర్మం, శ్రీహరి-వాయు-గురురాయల కృపతో జీవితం గడపాలని భక్తులకు ఆశీర్వచనం అందించారు.

## కర్నూలు చేపల మార్కెట్లో వ్యాస పౌర్ణమి వేడుకలు



కర్నూలు,శివసూర్య, జూలై 29:కర్నూలు స్థానిక చేపల మార్కెట్లో వ్యాస పౌర్ణమి వేడుకలు కర్నూల్ సిటీ బెస్తా తెలుగు గంగపుత్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అతిధులుగా ఆంధ్రప్రదేశ్ బెస్త అభివృద్ధి



కార్పొరేషన్ డైరెక్టర్ టి జి రమేష్ బాబు మరియు ఈ కార్యక్రమంలో నగర కమిటీ నాయకులు గౌరవ సలహాదారులు: రామయ్య అన్న బిజెపి ఈరన్న అధ్యక్షులు: డాక్టర్ కదిరి రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్: బెస్త జలగరి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు: వేటపాలెం శ్రీనివాసులు బండి మెట్ట మధ సురేష్ నగర ప్రధాన కార్యదర్శి: తెలుగు నాగ రమణ కోశాధికారి: జిరాక్స్ వెంకటేశ్వర్లు జాయింట్ సెక్రెటరీ:: ఏల్లా కృష్ణ ఇందిరాగాంధీ నగర్ నాగరాజు ఈసీ మెంబర్: శ్రీరామ్యువజన విభాగం అధ్యక్షులు: గోపీనాథ్ యువజన విభాగం గౌరవ అధ్యక్షులు చిన్న అలాగే తుంగభద్రా రివర్ వ్యూ సొసైటీ అధ్యక్షులు స్టోర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించిన
### శాసనసభ్యులు మామిడి గోవిందరావు



మెళియాపుట్టి, శివ సూర్య, జులై29: మెళియాపుట్టి మండలం మర్రిపాడు (సి) గ్రామంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం -- సంక్షేమ విజయాలు, ప్రజా పాలన -- ఇంటింటికీ అభివృద్ధి" కార్యక్రమంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగుతోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వృద్ధులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించామని తెలిపారు. గ్రామ స్థాయిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతోందన్నారు. మర్రిపాడు (సి) గ్రామంలో కూడా వివిధ అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు.గ్రామస్తులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కోసమాల పిఏ సిఎస్ చైర్మన్ సలాన మోహనరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నంబాల వెంకటరావు, మాజీ సర్పంచ్ రవ్వల గణపతి, రాష్ట్ర గౌడు కార్పొరేషన్ డైరెక్ట భాస్కర్ గౌడ్, యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పడాల శ్రీనివాసరావు, ఎంపిటిసి ప్రతినిధి కదంబాల పైడిరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొర్ల ఖగేశ్వరరావు, అడ్డాల శ్రీనివాసరావు, ఎల్ ఎం నాయుడు, బమ్మిడి భాస్కరరావు, లూకలాపు భాస్కరరావు, వాసు, జగబంధు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ స్థాయి నాయుకులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల మన్ననలు పొందేలా పనిచేయాలి: మాజీ ఆఫ్కాఫ్ చైర్మెన్ బి.ఎస్. నవీన్ కుమార్




అమరావతి,శివసూర్య,జూలై 29: విజయవాడలోని కమిషనర్ ఆఫ్ ఫిషరీస్ కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన నిర్వహించిన సి బి బి ఓ ఆఫ్కాఫ్ ఎంప్లాయిస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్లో మాజీ ఆఫ్కాఫ్ ఛైర్మెన్ బి.ఎస్. నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సేవాభావంతో విధులు నిర్వహించి మత్స్యకారుల మన్ననలు పొందేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి మత్స్యకారుడికి చేరేలా బాధ్యతతో పనిచేయాలని, సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ శంకర్ రావు, ఆఫ్కాఫ్ స్టేట్ డైరెక్టర్లు పేరయ్య, శ్రీరాములు, నగేష్, ఆఫ్కాఫ్ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్, జనరల్ మేనేజర్ పెద్దబాబు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్యామలమ్మతో పాటు పలువురు మత్స్యశాఖ అధికారులు, ఆఫ్కాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బుడితి గ్రామం జర్నలిస్ట్ మానం శ్రీనివాస్ సన్మాన సభలో పాల్గొన్న
### ఎమ్మెల్యే మామిడి గోవిందరావు డాక్టర్ మామిడి సాయి గణేష్




మెళియాపుట్టి , శివ సూర్య, జూలై 29: నరసన్నపేట నియోజకవర్గం బుడితి గ్రామం సాధారణ కుటుంబం నుండి వెళ్లి రాష్ట్రంలో రాజకీయాన్ని ప్రభావితం చేస్తూ అద్భుతమైన విశ్లేషణలు, రాజకీయ అంశాలు అందిస్తూ తన గొంతు తో ప్రజలను నిత్యం చైతన్య పరుస్తున్న జర్నలిస్టు మానెం శ్రీనివాస్ కిగ్రామ ప్రజల సమక్షంలో, పెద్దల తరపున ఆత్మీయ సత్కారం జరిగింది.ఈ కార్యక్రమానికి పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు,నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి,ఎమ్మెల్యే ఎంజీఆర్ కుమారుడు డాక్టర్ మామిడి సాయి గణేష్ ముఖ్య అతిథులుగా హాజరై మానం శ్రీనివాస్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు



తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోవిందరావు మాట్లాడుతూ..., జర్నలిజం రంగంలో తనదైన శైలితో, ముక్కుసూటితనంతో, నిర్భయంగా వార్తలను వెలుగులోకి తీసుకువస్తూ, నిజాయితీని తన ప్రయాణంగా మలుచుకున్న మానం శ్రీనివాస్ ప్రజల విశ్వాసాన్ని సంపాదించారని కొనియాడారు. నిరుపేద కుటుంబం నుంచి ఎదిగి, సాధారణ ప్రజల సమస్యలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్తూ ప్రజా గొంతుకగా నిలవడం అభినందనీయమన్నారు. సమాజంలో బాధ్యతాయుతమైన జర్నలిజం ప్రజాస్వామ్యానికి బలమని, ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అలాగే నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పాత్రికేయులు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈవిఎం ల భద్రతకు
## సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదు
### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు,శివసూర్య,జూలై 29:ఈవిఎం ల భద్రతకు సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్న ఈవిఎమ్ గోడౌన్ ను కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఈవిఎమ్ గోడౌన్ ను పరిశీలిస్తూ ఈవిఎం ల భద్రతకు సంబంధించి ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలన్నారు. ఈవిఎం లకు సంబంధించిన భద్రత ఏర్పాట్లు, సీసీ టీవీ పర్యవేక్షణ, ఎంట్రీ ఎగ్జిట్ రిజిస్టర్ నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించి కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.. కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరిశీటెండెంట్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే ఎంజీఆర్





మెళియాపుట్టి, శివ సూర్య, జులై 29: పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు బుధవారం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించారు. వివరాలకు వెళితే... పాతపట్నం గ్రామానికి చెందిన ఏ జి పి బుద్ధుల సత్యనారాయణ కుమార్తె , బూరగాం గ్రామానికి చెందిన గణపతి పొల్లయ్ అనారోగ్యంతో బాధపడుతూ శ్రీకాకుళం కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బాధితులను పరామర్శించారు. అనంతరం దబ్బపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జమ్మి మోహనరావు ఇటీవలే ప్రమాదవశాస్తూ గాయపడి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని పరామర్శించి ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కిమ్స్ డాక్టర్ తో మాట్లాడుతూ ... ఆరోగ్య శ్రీ ద్వారా మెరుగైన వైద్యం అందించాలని, ఆరోగ్య శ్రీ వర్తింప చేసే విధంగా అవసరమైన నిధుల కోసం ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఆయనతోపాటు ఎంజీఆర్ తనయుడు డాక్టర్ సాయి గణేష్, అంపోలు పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పట్ల ఆసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు చేపడతాం: ఎస్సై తిమ్మారెడ్డి





నందవరం,శివసూర్య, జూలై 29: మండల పరిధిలోని ఇబ్రహీంపూరమం గ్రామంలో బుధవారం నందవరం ఎస్ఐ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో మరియు వారి సిబ్బంది ఇబ్రహీంపురం గ్రామం లో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసుకొని అందులో ముఖ్యంగా ఉమెన్ సేఫ్టీ, సైబర్ నేరాలు, దొంగతనాలు మరియు రోడ్ సేఫ్టీ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చివరి బుధవారం పార్లమెంటరీ స్థాయి సమావేశానికి హాజరైన
### శాసనసభ్యులు మామిడి గోవిందరావు



మెళియాపుట్టి , శివ సూర్య, జులై 29: పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు బుధవారం ఎన్టీఆర్ భవన్లో నిర్వహించిన పార్లమెంటరీ స్థాయి సమావేశానికి హాజరైనారు. తెలుగుదేశం పార్టీ క్యాలెండర్ ప్రకారం ప్రతి నెల చివరి బుధవారం నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ....,పార్టీ ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.కార్యకర్తలు ప్రజలతో నిరంతరం మమేకమై, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరేలా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మొదలవలస రమేష్‌బాబు , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పీరుకట్ల విఠల్ , జిల్లా పార్టీ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## గురువులకు ఘనంగా సన్మానం.



అయిజ (శివసూర్య )బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం దగ్గర గురుపూజ కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం జరుగుతుంది.తల్లిదండ్రుల తర్వాత గురువులకు మూడవ స్థానం వారు ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థినీలకు విద్యను అభ్యసించి విద్యార్థులను ఉన్నతమైన స్థానాలకు ఎదగడం చాలా గొప్ప వరం. ఒక గురువు ఎందుకంటే ఈ సమాజంలో అందరినీ సమానంగా ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా విద్యను అందించేవారు గురువులు గురుపూజ సందర్భంగా ఈరోజు గురువులకు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి అయిజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ భగత్ రెడ్డి ఖుషి, లక్ష్మణ గౌడ్ విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేష్ ,రాజు ,కే ఆర్ అశోక్, గోవర్ధన్ ,సూర్య వర్ధన్ రెడ్డి తదితరులు పాలుగొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ .



నందవరం,శివసూర్య,జూలై 29;మండల కేంద్రమైన నందవరం నందు నాన్ భవిత కేంద్రంనకు సంబంధించి మండల ప్రాథమిక పాఠశాల (స్పెషల్ ) నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో నాన్ భవిత విద్యా కేంద్రమునకు సంబంధించి దివ్యాంగ విద్యార్థులకు మండల విద్యాధికారి 2 రఘునాథ్ చేతుల మీదుగా దివ్యాంగ పిల్లలకు



ప్రభుత్వం అందించిన ఉచిత ఉపకరణములు అందజేశారు. ఇందులో కంటిచూపు ఉపకరణాలు ఒకరికి, చెవిటి ఉపకరణాలు ఇద్దరికీ, మానసిక వికలాంగు ల ఉపకరణములు ముగ్గురికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రఘునాథ్ 2, స్పెషల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు లు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను, ఉపకరణములను, వికలాంగుల తల్లిదండ్రులు వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు వారిపై వివక్షత చూపకుండా ప్రశాంత వాతావరణంలో వారిని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి 2 రఘునాథ్, ప్రాథమిక పాఠశాల (స్పెషల్) ఎండీ శ్రీనివాసులు, సిఆర్ఎంటి ఉరుకుందు, ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, నాగరాజు, నరసన్న, గౌతమి ప్రియదర్శిని, నాన్ భవిత కేంద్రం ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, ప్రశాంత్ కుమార్ తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఆచార్య సంపర్క ప్రముఖులు ఆచార్య చక్రవర్తి చార్యులను ఘనంగా సత్కరించిన హిందూ బంధువులు



గద్వాల, శివసూర్య జూలై 29. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ పరిధిలోని కురువ జయన్న కార్యాలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో హిందూ బంధువులు జిల్లా ఆచార్య సంపర్క ప్రముఖులు, ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీ నారదా పీఠం సభ్యులు అయిన ఆచార్య చక్రవర్తి చార్యులను ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా హిందూ ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక చైతన్యం, దేవాలయాల అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని ఆచార్య చక్రవర్తి చార్యులు పిలుపునిచ్చారు. హిందూ సమాజం సంఘటితంగా ఉంటే ధర్మ పరిరక్షణ మరింత బలపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల సుధాకర్, బి.కే. శ్రీను, అల్లం రవి ప్రకాష్, కృష్ణయ్య ఆచారి, తిమ్మప్ప, నరసింహులు, కురువ జయన్నతో పాటు హిందూ బంధువులు, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, అర్చకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో వరుణయాగం నిర్వహించిన డీ.డీ.ఎన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి చార్యులు



గద్వాల, శివసూర్య, జూలై 29 : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ కొత్త బస్టాండ్ సమీపంలోని శ్రీ గురు ఓంకార పీఠం, శ్రీలేఖ కిరాణా వద్ద గల స్థలదేవత తాయమ్మ అవ్వ దేవాలయ ప్రాంగణంలో లోక కళ్యాణార్థం, రైతుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా వరుణయాగం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డి.డి.ఎన్.ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర సహ కన్వీనర్ ఆచార్య చక్రవర్తి చార్యులు ఆధ్వర్యంలో వారి బృందం వేదోక్తంగా నిర్వహించింది.ఈ సందర్భంగా ఆచార్య చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, రైతులు సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరికీ శాంతి సౌభాగ్యాలు కలగాలని సంకల్పంతో ఈ వరుణయాగాన్ని ప్రతిరోజు సుందరకాండ దేవి పురాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# వెనక్కి తగ్గిన 'సాథీ'!

ఉద్దేశాలు మంచివైనప్పుడు దాపరికాలు అవసరం లేదు. జనానికి మేలు చేయటమే ధ్యేయమైనప్పుడు చాటుమాటు చర్యలు సరికాదు. రెండేళ్ల క్రితం తీసుకొచ్చిన 'సంచార్ సాథీ' యాప్ మూణె?ల్లలో ఫోన్లలో ఉండితీరాలంటూ కేంద్రం మొబైల్ ఉత్పత్తిదారులకు మొన్న శుక్రవారం చడీచప్పుడూ లేకుండా ఇచ్చిన ఆదేశాలు తీవ్ర వివాదాస్పదం కావటం ఇందువల్లే. మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో వెల్లువెత్తిన విమర్శలకు జడిసి ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. ఇక్కడ ఉత్పత్తవుతున్న, దిగుమతవుతున్న ఫోన్లకు వర్తించటంతోపాటు ఇప్పటికే వినియోగదారుల దగ్గరున్న ఫోన్లకు సాఫ్ట్‌వేర్ ద్వారా ఈ యాప్‌ను చేరేయాలని టెలికమ్యూనికేషన్ల విభాగం మూడు రోజుల క్రితం మొబైల్ ఉత్పత్తిదారుల్ని ఆదేశించింది. తాజాగా అది తప్పనిసరి కాదంటూ ప్రకటించింది. పౌరుల శ్రేయస్సును ఆశించి, వారు మోసగాళ్ల బారిన పడకుండా చూసేందుకు ఇది రూపొందించామనీ, ఇందులో గూఢచర్యం లేదా ఫోన్ సంభాషణల పర్యవేక్షణ ఉద్దేశం లేనేలేవనీ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సంజాయిషీ ఇచ్చారు. దాదాపు కోటిన్నరమంది దీన్ని డౌన్‌లోడ్ చేసుకుని లబ్ధి పొందుతున్నారనీ, 41 లక్షల మోసపూరిత మొబైల్ నంబర్లను గుర్తించి నిరోధించామనీ, అపహరించిన దాదాపు 26 లక్షల మొబైల్ సెట్ల జాడ కనిపెట్టి 7 లక్షల సెట్లను వాటి యజమానులకు అందించా మనీ సింధియా చెబుతున్నారు. ఈ గణాంకాలతో విభేదించాల్సిన అవసరం లేదు. కానీ యాప్ ద్వారా ప్రయోజనాలు వెల్లువెత్తుతుంటే ఆ మాటే చెప్పి, మరింతమందిని ప్రోత్స హించవచ్చు. తదుపరి చర్యలు అవసరమనుకుంటే వెల్లడించవచ్చు. ఇదేం లేకుండా రహస్య చర్య ఆంతర్యమేమిటి? దాదాపు నలభయ్యేళ్ల క్రితం అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ 'పోస్టల్ బిల్లు' తీసుకొచ్చి నప్పుడు జరిగిందేమిటో పాలకులు గ్రహించివుంటే వ్యక్తిగత గోప్యతను పౌరులు ఎంత ప్రాణప్రదంగా పరిగణిస్తారో అర్థమై ఉండేది. కనీవినీ ఎరుగని స్థాయిలో 400 స్థానాలకు పైగా కైవసం చేసుకుని, తిరుగులేదనుకున్నవేళ పౌరులకు తెలియకుండా వారి ఉత్తరా లను చదివేందుకుద్దేశించిన బిల్లు తీసుకొచ్చి ఆయన అభాసుపాలయ్యారు. జస్టిస్ పుట్టస్వామి కేసులో 2017లో సుప్రీంకోర్టు వ్యక్తిగత గోప్యతను ప్రాథమిక హక్కుల్లో చేర్చింది. జాతీయ భద్రత లేదా సముచిత ప్రజాప్రయోజనం ఉన్నదని




ప్రభుత్వం భావిస్తే గోప్యత నియంత్రణకు తగిన చట్టం తీసుకురావొచ్చని స్పష్టం చేసింది. అప్పుడు ప్రజల్లో, పార్లమెంటులో విస్తృత చర్చ జరుగుతుంది. ఇవేమీ లేకుండా ఒక నోటీసు ద్వారా పనికానిచ్చేద్దామనుకోవటం ప్రజాస్వామ్యంలో చెల్లుబాటవుతుందా? అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినా మన దగ్గర డిజిటల్ వినియోగం బాగా పెరిగింది. క్రయవిక్రయాలు, చెల్లింపులు, వసూళ్లు, ఆన్‌లైన్ నమోదులు ముమ్మర మయ్యాయి. వాటితోపాటే సైబర్ నేరాలు ఎక్కువయ్యాయి. డిజిటల్ అరెస్టు పేరుతో మోసగాళ్లు కోట్లు కాజేస్తున్నారు. ఆ నేరగాళ్లను పట్టుకోవటానికీ, పోగొట్టుకున్న ఫోన్లు పొందేందుకూ 'సంచార్ సాథీ' తోడ్పడటం నిజమే కావొచ్చు. కానీ గుప్పెడుమంది నేరగాళ్లను పట్టుకోవడానికి కోట్లాదిమందిని నిఘా నీడలోకి తెస్తామనటం ఏం తర్కం? ఉత్పత్తిదారులకు తప్పనిసరంటూ ఆదేశాలిచ్చి,

ఇష్టపడకపోతే వినియోగదారులు తొలగించుకోవచ్చని చెప్పడంలో మర్మమేమిటి? వ్యక్తిగత గోప్యత విషయంలో పౌరులకు ఎంత పట్టింపు ఉంటుందో నిత్యజీవితంలో చూస్తుంటాం. తల్లిదండ్రులు తమ ఫోన్లు గమనిస్తున్నారంటే పిల్లలకు కోపం. ప్రాణ స్నేహితుడైనా చాటుగా ఫోన్ చూస్తే సహించరు. భార్యాభర్తలే ఒకరి ఫోన్లు మరొకరు చూశారని తెలిస్తే దుమ్మెత్తిపోసుకుంటారు. అలాంటిది ప్రభుత్వ నిఘాకు అవకాశమిచ్చే యాప్‌ను జనం అంగీకరించగలరా? కాల్స్ వినేందుకూ, ఎస్సెమ్మెస్‌లు, ఫోన్ నంబర్లు, ఫొటోలు వగైరాలన్నిటినీ చూసేందుకూ... ఆఖరికి మనకు తెలియకుండా కెమెరా వినియోగానికి కూడా ఈ యాప్ అవకాశమిస్తుందన్నది నిపుణుల మాట. బహుశా '1984' రచయిత జార్జి ఆర్వెల్ కూడా ఇంత చేటు నిఘా ఊహించలేదు. ఏదేమైనా ప్రభుత్వం వెనక్కి తగ్గింది. అది వివేకవంతమైన చర్య.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకుఎంపిక.



అయిజ (శివసూర్య ) రాష్ట్రస్థాయి పోటీలకు బ్రైట్ స్టార్ మారుతి తైక్వాండో అకాడమీ విద్యార్థులు ఎంపిక.జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్‌లో ఈ నెల 26వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలలో బ్రైట్ స్టార్ మారుతి తైక్వాండో అకాడమీకి చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు.సబ్ జూనియర్, క్యాడెట్, జూనియర్ విభాగాల్లో అయిజకు చెందిన నంద కిషోర్, అఫాన్, తలారి, గొర్ల మిన్ను, అజిత్, ధర్మతేజ, వీరేంద్ర, తేజసాయి తమ ప్రతిభతో మెడల్స్ గెలుచుకుని, ఆగస్టు 8, 9, 10 తేదీలలో కరీంనగర్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను బ్రైట్ స్టార్ స్కూల్ హెడ్‌మాస్టర్ ఎస్తేర్ అభినందించారు. అలాగే జోగులాంబ గద్వాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు మాస్టర్ షేక్షావలి ఆచారి శుభాకాంక్షలు తెలియజేసి, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కోచ్ నవదీప్ సాగర్ పాల్గొన్నారు.

## 1లక్ష 25 వేలు రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే .



అయిజ (శివసూర్య ) గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండలం మాచర్ల గ్రామానికి చెందిన తెలుగు వినోద్ కుమార్ తండ్రి తెలుగు ఊరుకుందు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 1లక్ష 25వేలు రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్, మాజీ సర్పంచ్ సిద్ది రామప్ప, నాయకులు ఆలీ గట్టు మండల మైనారిటీ అధ్యక్షుడు.ఎతీ సురేష్ రైతు సమితి అధ్యక్షుడుశ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఊరుకుందు వార్డ్ మెంబర్ వడ్ల వీరేశ్, యువ నాయకులు మహబూబ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మనగుడి మన ఆలయం కార్యక్రమంలో భాగంగా హేమలాపురం సందర్శించిన ఆచార్య చక్రవర్తి చార్యులు



హేమలాపురం, శివసూర్య జూలై 29 : ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు నేడు మన గుడి కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా హేమలాపురాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని శివానంద స్వామిజిని శాలువాతో ఘనంగా సత్కరించి గౌరవించారు. అనంతరం వేదవ్యాస భగవానుని స్మరించుకుంటూ గురు పరంపర యొక్క విశిష్టతను వివరించారు. అలాగే రేపు నిర్వహించనున్న గురుపూజోత్సవ కార్యక్రమాల విజయవంతంపై చర్చించి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గురువుల ఆశీర్వాదాలు పొందాలని పిలుపునిచ్చారు.ఆచార్య చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, జోగులాంబ అమ్మవారి అనుగ్రహంతో రాష్ట్రంలోని రైతులందరూ పాడిపంటలతో, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అలాగే శివానంద స్వామిజి ఆధ్యాత్మిక, సేవా రంగాల్లో చేస్తున్న విశిష్ట సేవలను ప్రశంసిస్తూ, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న వారి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని అభినందించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొని గురుపూజోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.

## నరేష్ జోషిని ఘనంగా సత్కరించిన జిల్లా అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు



ఐజ, శివసూర్య జూలై 29 : జోగులాంబ గద్వాల జిల్లా సంఘాల గ్రామంలోని శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు నరేష్ జోషిని ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు శాలువాతో ఘనంగా సత్కరించి గౌరవించారు.ఈ సందర్భంగా ఆచార్య చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, అర్చకుల ఐక్యతే సంఘానికి నిజమైన బలమని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణతో పాటు అర్చకుల హక్కులు, సంక్షేమం కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే జోగులాంబ గద్వాల జిల్లా అర్చకులందరితో త్వరలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని నరేష్ జోషికి సూచించారు. ఆ సమావేశంలో అర్చకుల సమస్యలు, సంఘ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ, భద్రయ్య, నాగరాజు, సేకరయ్య తదితర పలు మండలాల ఇన్చార్జిలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక అర్చకులు, సంఘ సభ్యులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

శివసూర్య సంపాదకీయం

# నడకదారి ఇక పౌరుల హక్కు

నగరాలు, పట్టణాలు, పల్లెటూళ్లన్న తేడా లేకుండా ఇకపై ప్రతి రహదారికీ పాదచారులు నడవటానికి వీలుగా ఫుట్‌పాత్‌లు ఉండి తీరాలనీ, ఇందుకు సంబంధించి ఒక చట్టం తీసుకురావాలనీ సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం ఇచ్చిన ఆదేశం పౌరులకు ఉపశ మనం కలిగిస్తుంది. ఈ తీర్పు ప్రాముఖ్యతేమంటే... జీవించే హక్కుకు పూచీపడుతున్న రాజ్యాంగంలోని 21వ అధికరణాన్ని, దాంతోపాటు దేశంలో ఎక్కడికైనా వెళ్లే, స్థిరపడే, కలుసుకునే స్వేచ్ఛను వాగ్దానంచేసే అధికరణం 19(1) (ఏ), (బి), (సి), (డి)లను మరింత విస్తృతీకరించటం. దీని పర్యవసానంగా రోడ్లపక్కన ఫుట్‌పాత్‌లుండటం ఇకపై పౌరుల ప్రాథమిక హక్కుల్లో ఒకటవుతుంది. అయితే ఈ ఆదేశాలిచ్చే ముందు అసలు ఎన్ని నగరాల్లో, పట్టణాల్లో, గ్రామాల్లో ఫుట్‌పాత్‌లున్నాయో... వాటిల్లో ఎన్ని పనికొచ్చే విధంగా ఉన్నాయో గణాంకాలివ్వాలని ధర్మాసనం రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతా లను ఆదేశించాల్సింది. బహుశా అలాంటి ఆదేశం ఇస్తే దీర్ఘకాలం ఎదురుచూపులు చూడటం తప్ప ఫలితం ఉండబోదని న్యాయమూర్తులు భావించి ఉంటారు. న్యాయ స్థానాలు అడిగినప్పుడు ప్రభుత్వాలు తగిన సమాచారం ఇవ్వకపోవటం, వాయిదాలు కోరటం పర్యవసానంగా దేశంలో చాలా కేసులు పెండింగ్‌లో పడుతున్నాయి. వాస్తవానికి కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, రహదారుల మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా ఉన్న ఫుట్‌పాత్‌ల సంఖ్యను క్రోడీకరించినట్టు లేదు. ఫుట్‌పాత్‌ల నిర్మాణం, నిర్వహణ సాధారణంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల నిర్వహణలో ఉంటాయి. కేంద్రం తల్చుకుంటే ఈ వివరాలు సేకరించి జాతీయ స్థాయి డేటా రూపొందించగలదు. కానీ ఆ అవసరం ఉందని భావించాలి గదా! ఫుట్‌పాత్‌లు అనేవి మన దేశంలో బ్రహ్మపదార్థం లాంటివి. రోడ్డుపక్కన ఎక్కడో ఒకచోట ఇటుక, సిమెంట్, టైల్స్ శిథిలాలుంటే ఒకప్పుడు ఇక్కడ ఫుట్‌పాత్ ఉండేదని అను కోవటం తప్ప చాలాచోట్ల వాటి జాడ కనబడదు. నగరాలూ, పట్టణాల్లో రోడ్డెక్కిన పాదచారి క్షేమంగా ఇంటికి తిరిగి వెళ్లటం కోసం దారిలో గోతులు, రాళ్లురప్పలూ ఉన్నాయేమో జాగ్రత్తగా చూసుకుంటూ నడవక తప్పని స్థితి. వీటి సంగతలావుంచి ట్రాఫిక్ రద్దీ సమయాల్లో ద్విచక్రవాహనదారులు అసహనంతో ఆ నడకదారులను సైతం కాజేస్తారు. ఇక చిన్నా చితకా వ్యాపారాలు చేసుకునేవారు సరేసరి. హైదరాబాద్‌లో మెట్రో రైల్ వచ్చాక స్టేషన్లకు అటూ ఇటూ ఫుట్‌పాత్‌లపై రెస్టారెంట్లు వెలిసి పాదచారుల్ని సవాలు చేస్తున్నాయి. తోపుడు బండి లేదా సైకిళ్లపై వ్యాపారాలు చేసుకునేవారిని అప్పుడప్పుడు ట్రాఫిక్ పోలీసులు అదిలించటం కనబడుతుంది. కానీ మెట్రో స్టేషన్ల దగ్గరుండే రెస్టారెంట్ల జోలికి ఎవరూ వెళ్లిన దాఖలా లేదు. ఇక దేశంలోని ఆరు లక్షల గ్రామాల్లో ఫుట్‌పాత్‌ల సదుపాయంగల ఊళ్లు కనీసం వందల సంఖ్యలోనైనా ఉంటాయా అన్నది సందేహమే. వాటి సంగతలావుంచి దేశ రాజధాని నగరంలో 44 శాతం రోడ్లకు ఫుట్‌పాత్‌లు లేవని ఆమధ్య ఢిల్లీ ఐఐటీ నివేదిక తెలిపింది. ఉన్నచోటైనా దాదాపు 28 శాతం మాత్రమే ఇండియన్ రోడ్ కాంగ్రెస్(ఐఆర్‌సీ) నిబంధనలకు అనుగుణమైనవని ఆ నివేదిక తేల్చిచెప్పింది. ఈ తీర్పు వెలువరించటానికి దారితీసిన కేసు విషాదకరమైనది. అయిదేళ్ల బాలుడిని అతని తండ్రి పాఠశాల సమీపంలో దించి వెళ్తుండగా హఠాత్తుగా వచ్చిన ట్యాంకర్ ఆ బాలుడిపైకి దూసుకెళ్లి ప్రాణాలు తీసింది. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వాలు కదిలితే ఇలాంటి విషాదాలను నివారించవచ్చు. అయితే బాధాకరమైన విషయమేమంటే... ఈ హక్కు అమల్లోకి రావాలంటే పౌరులు నెరవేర్చాల్సిన విధులు చాలా ఉంటాయి. ఫలానాచోట ఫుట్‌పాత్ లేదని సంబంధిత అధికారికి లిఖితపూర్వక ఫిర్యాదు చేసి, ఈ తీర్పును ఉటంకించాలి. అటు తర్వాత దాని సంగతేమైందో కనుక్కోవాలి. అవసరమైతే ఆర్టీఐని ఆశ్రయించాలి. అటు తర్వాత ఫుట్‌పాత్ లేనిచోట పరిస్థితిని తెలిపే ఫొటోతో హైకోర్టులో పిల్ దాఖలు చేయాలి. అందులో తీర్పు వెలువడటానికి దీర్ఘకాలం వేచిచూడాలి. విద్యాహక్కు చట్టం, పనిచేసే హక్కు చట్టంవంటివి ఆచరణలో ఎలా నీరుగారుతున్నాయో కనబడుతూనే ఉంది. ఏ హక్కు అమలు కావాలన్నా పౌరులంతా ఒక్కటై ఉద్యమించటమే, ప్రభుత్వాలపై ఒత్తిళ్లు తీసుకురావటమే మార్గం.

# గోశాలలు కాసుల కురిపిస్తాయా?

బెంగళూరు: భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మరో కొత్త విప్లవానికి గోశాలలు కేంద్రబిందువుగా మారగలవా? ఒకప్పుడు అమూల్ సహకార మోడల్ దేశంలోని కోట్లాది పాల రైతుల జీవితాలను మార్చినట్లే.. ఇప్పుడు గోశాలలను ఆధారంగా చేసుకుని కొత్త సహకార ఆర్థిక వ్యవస్థను నిర్మించవచ్చనే ప్రతిపాదన ఆసక్తికర చర్చకు దారి తీస్తోంది. భారతదేశంలో ప్రస్తుతం సుమారు 7,676 నమోదిత గోశాలలు ఉండగా, అనధికారిక ఆశ్రయాలు, పింజరపోల్స్ కలిపితే వాటి సంఖ్య 15 వేల వరకు ఉండొచ్చని అంచనా. అయితే వీటిలో చాలా గోశాలలు పెరుగుతున్న పశుగ్రాస ఖర్చులు, వైద్య సంరక్షణ వ్యయాలు, మార్కెట్ సౌకర్యాల కొరత, నాణ్యత నియంత్రణలో లోపాలు, విభిన్నంగా పనిచేయడం వంటి కారణాలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఫలితంగా చాలా వరకు విరాళాలపైనే ఆధారపడి కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు 'నేషనల్ గోశాల కోఆపరేటివ్ మోడల్' అనే కొత్త ఆలోచనను నిపుణులు ముందుకు తెస్తున్నారు. ఇందులో ప్రతి గోశాల విడివిడిగా పనిచేసే కేంద్రంగా కాకుండా, దేశవ్యాప్తంగా విస్తరించిన ఒక పెద్ద సహకార వ్యవస్థలో భాగంగా పనిచేస్తుంది. గోశాలలు కేవలం పశు సంరక్షణ కేంద్రాలుగా కాకుండా, దేశీయ ఆవు ఆధారిత ఉత్పత్తుల తయారీ, సేకరణ కేంద్రాలుగా మారే అవకాశం ఉందని సూచిస్తున్నారు. ఈ ప్రతిపాదన ప్రకారం ప్రాంతీయ స్థాయిలో ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, నాణ్యత నియంత్రణ, లాజిస్టిక్స్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయవచ్చు. వెటర్నరీ కళాశాలలు ఆరోగ్య సంరక్షణ, వ్యాధి నిరోధక చర్యలు, శాస్త్రీయ సహకారం అందించవచ్చు. అలాగే ఈ-కామర్స్ వేదికల ద్వారా గోశాలల్లో తయారయ్యే ఉత్పత్తులను నేరుగా దేశవ్యాప్తంగా వినియోగదారులకు విక్రయించే అవకాశం కల్పించవచ్చని భావిస్తున్నారు. ఈ మోడల్‌లో కేవలం పాల ఉత్పత్తులకే పరిమితం కాకుండా గోమయం(పేడ), గోమూత్రం ఆధారిత ఉత్పత్తులు, సేంద్రియ ఎరువులు, బయోఫర్టిలైజర్లు, సహజ వ్యవసాయ ఉత్పత్తులు, వెల్‌నెస్ ఉత్పత్తులు వంటి రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం పాలు ఇవ్వని ఆవులను ఆర్థిక భారంగా భావిస్తున్న పరిస్థితిని మార్చి, వాటినీ గ్రామీణ సర్క్యులర్ ఎకానమీలో భాగంగా మార్చవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రతిపాదనను జాతీయ డెయిరీ పరిశోధన సంస్థ (ఎన్‌డీఆర్‌ఐ)కు చెందిన అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ సీఈఓ డాక్టర్ ఆదర్శ గౌడ ముందుకు తెచ్చారు. గోశాలలను ఒక సమగ్ర సహకార వ్యవస్థలో అనుసంధానం చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొత్త అవకాశాలు సృష్టించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. గోశాలలను ఒక సమగ్ర సహకార వ్యవస్థలో అనుసంధానం చేయగలిగితే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పశు సంక్షేమం, సేంద్రియ వ్యవసాయం, గ్రామీణ ఆదాయ వనరులు కూడా బలోపేతమవుతాయి. గోశాలలను వాణిజ్యీకరించడం లక్ష్యం కాదని, వాటిని ఆర్థికంగా స్వావలంబన చేయడమే ఈ ప్రతిపాదన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. మొత్తానికి, అమూల్ మాదిరిగా గోశాలల చుట్టూ కూడా ఒక సమగ్ర సహకార వ్యవస్థను నిర్మించగలిగితే.. భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మరో కొత్త అధ్యాయానికి నాంది పలికే అవకాశం ఉందనే చర్చ ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# అయోధ్య విరాళాల స్కామ్.. కీలక సభ్యుల రాజీనామా


లక్నో: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. కోట్లాది మంది భక్తులు సమర్పించిన కానుకలు దుర్వినియోగం అయ్యాయన్న ఆరోపణల నేపథ్యంలో.. అయోధ్య రామమందిర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్‌రాయ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయనతో పాటు ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా కూడా బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఈ పరిణామం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. దర్యాప్తులో భాగంగా ఇప్పటికే చంపత్‌రాయ్ వ్యక్తిగత డ్రైవర్ టిన్ను యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అతనితో పాటు మరో ఎనిమిది మందిని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం అదుపులోకి తీసుకుని విచారిస్తోంది. ఈ కేసులో అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుష్ మిశ్రా, అవినాష్ శుక్లా, టిన్ను యాదవ్, మనీష్ యాదవ్ తదితరుల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్లు 306, 316(5), 317(4), 317(5), 61, 3(5) కింద కేసులు నమోదు చేసి సిట్ దర్యాప్తు కొనసాగిస్తోంది. దర్యాప్తు సంస్థల ప్రాథమిక అంచనాల ప్రకారం.. రామమందిరానికి భక్తులు సమర్పించిన రూ.200 కోట్లకు పైగా విరాళాలు గల్లంతైనట్లు ఆరోపణలు ఉన్నాయి. హుండీల్లో పడిన నగదు, విలువైన కానుకల నిర్వహణలో తీవ్ర అవకతవకలు జరిగినట్లు విచారణలో వెలుగులోకి వస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో మరింత సంచలనంగా మారిన అంశం.. సీసీటీవీ ఫుటేజీ మాయమవడం. అలాగే ఆలయ హుండీల తాళాలు అధికారిక ట్రస్ట్ ప్రతినిధుల వద్ద కాకుండా అనధికార వ్యక్తుల వద్ద ఉన్నట్లు సిట్ గుర్తించింది. దీంతో విరాళాల నిర్వహణ వ్యవస్థపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భక్తులు విశ్వాసంతో సమర్పించిన డబ్బు, కానుకలను అంతర్గతంగా ఉన్నవారే దుర్వినియోగం చేశారన్న ఆరోపణలు కేసుకు మరింత ప్రాధాన్యం తీసుకొచ్చాయి. ప్రస్తుతం అరెస్టయిన నిందితులను సిట్ అధికారులు ముమ్మరంగా విచారిస్తున్నారు. విరాళాల సొమ్ము ఎక్కడికి మళ్లింది? ఇందులో ఇంకా ఎవరెవరి పాత్ర ఉంది? ట్రస్ట్‌లోని మరికొందరికి ఈ వ్యవహారంతో సంబంధాలు ఉన్నాయా? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. దేశంలో అత్యంత పవిత్ర క్షేత్రాల్లో ఒకటైన అయోధ్య రామమందిరంలో భక్తుల విశ్వాసానికి ప్రతీకగా సమర్పించిన విరాళాలే అక్రమాలకు గురయ్యాయన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి. ట్రస్ట్‌లో ఇద్దరు కీలక సభ్యుల రాజీనామా, పలువురు అరెస్టులు, భారీ విరాళాల మాయంపై ఆరోపణలు వెలుగులోకి రావడంతో ఈ వ్యవహారం మరింత సంచలనంగా మారింది. ప్రస్తుతం ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తు ఫలితాలపైనే అందరి దృష్టి నెలకొంది.

### యోగి ఏమన్నారంటే..

అయోధ్య విరాళాల చోరీ కేసుపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శుక్రవారం స్పందించారు. "అయోధ్య మన విశ్వాసానికి ప్రతీక. అయోధ్యపై నిరాధార ఆరోపణలు చేయొద్దు.. శ్రీరాముడిని గౌరవించడం నేర్చుకోండి. సిట్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని ముందే చెప్పాం. ఇప్పుడు నివేదిక వచ్చింది.. చర్యలు కూడా ప్రారంభమయ్యాయి" అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించిన ఆయన.. "ఈరోజు ఆరోపణలు చేస్తున్నవారే ఒకప్పుడు శ్రీరాముడి ఉనికినే ప్రశ్నించారు. అయోధ్య ఉద్యమాన్ని మొదటి నుంచే వ్యతిరేకించారు. 'జై శ్రీరామ్' నినాదాలు చేసిన వారిపై లాఠీచార్జీలు, కాల్పులు జరిపారు. రామనవమి వేడుకలను అడ్డుకునేందుకు, కావడ్ యాత్రను నిషేధించేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్ దేశాన్ని దోచుకోవడమే కాకుండా ముక్కలు చేసింది. ఎవరి వద్దనైనా ఆధారాలు ఉంటే వాటిని సిట్‌కు అందించాలి. రామభక్తుల విశ్వాసంతో చెలగాటం ఆడొద్దు" అని యోగి అన్నారు.

# ఫలకాల కదలికల వల్లే

### ఒకే రోజు 4 భారీ భూకంపాలు.. చాలా అరుదు



20000o! ఏడాది కాలంలో భూమ్మీద సంభవించే భూకంపాల సంఖ్య ఇది. అంటే సగటున రోజుకు 55 వరకూ భూకంపాలు చోటు చేసుకుంటూ ఉంటాయన్నమాట. సాధారణంగా వీటిల్లో చాలావరకూ తక్కువ తీవ్రత ఉన్నవే. మనుషులు గుర్తించలేనివి కూడా. కానీ...బుధవారం అటు అమెరికాలోని కాలిఫోర్నియాలో... దక్షిణ అమెరికాలోని వెనెజువెలా, తూర్పున ఉన్న జపాన్‌లో వచ్చిన భూకంపాలు మాత్రం కొంచెం ప్రత్యేకమని చెప్పాలి. కాలిఫోర్నియాలోని రెడ్‌వుడ్ వ్యాలీలో సుమారు 5.6 తీవ్రతతో భూకంపం రాగా.. ఏడు గంటల తరువాత వెనెజువెలాలో 7.2 తీవ్రతతో ఒకసారి.. 39 సెకన్ల తరువాత 7.5 తీవ్రతతో రెండోసారి భూమి కంపించింది. ఈ డబుల్ భూకంపాల తరువాత 25 నిమిషాలకే జపాన్‌లోని కుజి వద్ద సముద్రంలో మరోసారి భూమి సుమారు 6.9 తీవ్రతతో కంపించింది. ఇలా 24 గంటల వ్యవధిలో ఇంత ఎక్కువ తీవ్రత ఉన్న భూకంపాలు రావడం అరుదైన విషయమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. ఈ ఘటనలకు కారణం ఆయా ప్రాంతాల్లోని టెక్టానిక్ ఫలకాల కదలికలు కావడం.

### భూమి పొరల కదలికలు...

భూమి ఉపరితలం నుంచి సుమారు 70 కిలోమీటర్ల లోతు వరకూ ఉండే క్రస్ట్.. దాని దిగువన ఉండే మాంటెల్ పై భాగం భారీ ఫలకాలుగా విడిపోయి ఉంటుంది. వీటినే టెక్టానిక్ ఫలకాలంటారు. వీటిల్లో పసిఫిక్, నార్త్ అమెరికన్, యురేసియన్, ఆఫ్రికన్, అంటార్కిటిక్, ఇండో--ఆస్ట్రేలియన్, సౌత్ అమెరికన్ ఫలకాలు ప్రధానమైనవి. కరీబియన్, నాజ్కా, కోకస్, అరేబియన్, ఫిలిప్పీన్ పేర్లతో కొన్ని చిన్న ఫలకాలూ ఉన్నాయి. టెక్టానిక్ ఫలకాలు నిత్యం కదులుతూ ఉంటాయి. ఏడాది కాలంలో సుమారు పది సెంటీమీటర్ల దూరం ప్రయాణిస్తాయని అంచనా. సుమారు ఐదు కోట్ల ఏళ్ల క్రితం యురేసియన్ ఫలకాన్ని ఇండియన్ ఫలకం ఢీకొన్న ఫలితంగా హిమాలయ పర్వత శ్రేణి ఏర్పడింది. ఇండియన్ ఫలకం ఇప్పటికీ ఏడాదికి ఐదు సెంటీమీటర్ల చొప్పున యురేసియన్ ప్లేట్‌ను ముందుకు తోస్తోంది కూడా. ఢీకొనడం కాకుండా.. ఒకదాని కిందకు ఒకటి చేరిపోవడం వల్ల ఆయా ప్రాంతాల్లో భూకంపాలు చోటు చేసుకునే అవకాశాలు పెరుగుతాయి. కొన్ని సందర్భాల్లో ఈ టెక్టానిక్ ఫలకాల రాపిడి కాస్తా అగ్నిపర్వతాలు ఏర్పడేందుకు కారణమవుతూంటుంది. టెక్టానిక్ ఫలకాలు దూరం దూరంగా జరగడం వల్ల భారీ లోయలూ పుడతాయి. సెయింట్ ఆండ్రియాస్ ఇందుకు ఒక ఉదాహరణ. వెనెజువెలాలో ఏం జరిగింది?: దక్షిణ అమెరికాలోని వెనెజువెలా సౌత్ అమెరికన్, కరీబియన్ ఫలకాల సంగమ స్థలిలో ఉంటుంది. కరీబియన్ ఫలకం తూర్పు వైపునకు కదులుతూ సౌత్ అమెరికన్ ఫలకంపై ఒత్తిడిని పెంచుతూంటుంది. బోకాన్, సాన్ సెబాస్టియన్, ఎల్ పిలర్, మోర్న్ ప్రాంతాల్లోని ఫాల్ట్ జోన్లలో ఈ ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. బుధవారం నాటి భూకంపాలు ఈ ఫాల్ట్ జోన్లు ఉన్న చోటే సంభవించడం గమనార్హం. మూడు ఫలకాల రాపిడి: జపాన్‌లో భూకంపాలు నిత్యకృత్యం అంటే అతిశయోక్తి కాదు. పసిఫిక్, ఫిలిప్పీన్, యురేసియన్ ఫలకాలు మూడూ ఇక్కడే కలుసు కుంటూండటం ఇందుకు ఒక కారణం. బుధవారం నాటి భూకంపం ఇవాటే ప్రాంతంలో సుమారు 50 కిలోమీటర్ల లోతులో సంభవించింది. సాన్ ఆండియాస్ ఫాల్ట్: కాలిఫోర్నియాలో తరచూ సంభవించే భూకంపాలు సాన్ ఆండ్రియాస్ ఫాల్ట్ వల్లనే. ఇక్కడ పసిఫిక్ ఫలకం నార్త్ అమెరికన్ ఫలకం కింది నుంచి వెళు తూంటుంది. బుధవారం సాయంత్రం కాలిఫోర్నియాలో సుమారు ఎనిమిది కిలోమీటర్ల లోతున భూకంపం సంభవించింది.

# మనకు కావాలి 'ఏఐ రిస్క్ ఫండ్'

**పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఏఐ నిధులు దాచాలి**

**కెరీర్‌లో ఒడిదుడుకులను తట్టుకోవడానికి దోహదపడే కవచం**

**మారుతున్న కాలానికి అనుగుణంగా అవసరమంటున్న నిపుణులు**



పిల్లలు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బంది పడకుండా నిలబడడానికి ఈ 'రిస్క్ ఫండ్' ఒక సంజీవనిలా పనిచేస్తుంది.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మన కళ్ల ముందే సరికొత్త భవిష్యత్తును ఆవిష్కరిస్తోంది. నిత్యం చేసే పనులు, డేటా విశ్లేషణ వంటి రంగాలను ఏఐ వేగంగా భర్తీ చేస్తోంది. దీనివల్ల భవిష్యత్తులో సంప్రదాయ ఉద్యోగాల సంఖ్య తగ్గే ప్రమాదం ఉంది. ఫలితంగా, కాలేజీ పూర్తి చేసుకుని బయటకొచ్చే యువతకు మొదటి ఉద్యో గం సంపాదించడం మునుపటి కంటే సవాలుగా మారవచ్చు. మారుతున్న కాలంలో పిల్లలను కేవలం పరీక్షల్లో మార్కులు తెచ్చుకునే యంత్రాలుగా మార్చకుండా.. సృజనాత్మకంగా ఆలో చించేలా, సరికొత్త నైపుణ్యాలు పెంపొందించుకునేలా, ఏఐతో కలిసి పనిచేసేలా తీర్చిదిద్దడం తల్లిదండ్రుల ప్రాథమిక బాధ్యత అని నిపుణులు చెబుతున్నారు.

### 'ఏఐ రిస్క్ ఫండ్' నేటి తరం అత్యవసరం!

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పిల్లల భవి ష్యత్తు కోసం 'ఏఐ రిస్క్ ఫండ్' లేదా ఒక ప్రత్యేకమైన పొదుపు ఖాతాను ఏర్పాటు చేయడం ఇప్పుడు చాలా అవసరం. పిల్లల పెళ్లిళ్లకు, కాలేజీ ఫీజులకు డబ్బు దాచినట్లే.. ఏఐ యుగంలో వారి కెరీర్ స్థిరపడే వరకు ఎదురయ్యే ఒడిదుడుకులను తట్టుకోవడానికి ఒక 'రిస్క్ మేనేజ్‌మెంట్ ఫండ్' అవసరమని తల్లిదండ్రులు గుర్తించాలని నిపుణులు సూచిస్తున్నారు. గతాన్ని గమనిస్తే, ఏ కొత్త సాంకేతికత వచ్చినా పాత ఉద్యోగాలను తుడిచేసి, సరికొత్త అవకాశాలను సృష్టిస్తున్నట్లు తెలుస్తుంది. అయితే, పాతవి పోవడానికి, కొత్తవి పుట్టుకురావడానికి మధ్య కొంత సమయం (ట్రాన్సిషన్ పీరియడ్) పడుతుంది. ఈ లోపు


### ఏఐని శత్రువుగా కాదు.. మిత్రుడిగా చూడాలి!

ఒకప్పుడు మంచి మార్కులు, పెద్ద డిగ్రీలు ఉంటే ఉద్యోగం గ్యారంటీ అనే నమ్మకం ఉండేది. కానీ నేడు కేవలం మార్కులు సరిపోవు. ఏఐ యుగంలో రాణించాలంటే సృజనాత్మకత, సమస్యలను పరిష్కరించే నైపుణ్యం, వినూత్న ఆలోచనలు ప్రాణాధారాలు. పిల్లలు ఏఐని చూసి భయపడకుండా, దానిని ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగించడం నేర్చుకోవాలి. ముఖ్యంగా, ఏఐ నుంచి సరైన సమాధానాలు రాబట్టడానికి 'సరైన ప్రశ్నలు అడగడం' అనేది అత్యంత కీలకమైన నైపుణ్యంగా మారబోతోంది.

### 'ఏఐ ఫండ్' వల్ల ముఖ్య ప్రయోజనాలు

పిల్లలు చదివిన చదువుకు సంబంధించిన ఉద్యోగం ఏఐ వల్ల మారిపోతే, వారు తక్షణమే మార్కెట్ డిమాండ్‌కు తగ్గట్టుగా కొత్త టెక్నాలజీని (ఏఐ టూల్స్, డేటా అనలిటిక్స్ మొదలైనవి) నేర్చుకోవడానికి ఈ డబ్బు ఉపయోగపడుతుంది. చదువు పూర్తి కాగానే వెంటనే ఉద్యోగం రాకపోయినా, ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా, తదుపరి కెరీర్ ప్లాన్ చేసుకోవడానికి ఈ ఫండ్ ఒక రక్షణ కవచంలా నిలుస్తుంది. భవిష్యత్తులో ఉద్యోగాల కోసం వెతకడం కంటే, సొంతంగా ఏఐ టూల్స్ ఉపయోగించి స్టార్టప్‌లు లేదా సరికొత్త వ్యాపారాలు ప్రారంభించడానికి ఈ పొదుపు మొత్తమే తొలి పెట్టుబడిగా మారుతుంది.

# ఏసీల కోసం పొలిటికల్ ఫైట్.. ఎక్కడో తెలుసా?



ఒకప్పుడు పర్యావరణ పరిరక్షణ పేరుతో ఏసీలను వ్యతిరేకించిన దేశంలో.. ఇప్పుడు వాటిపైనే రాజకీయ యుద్ధం మొదలైంది. మండిపోతున్న ఎండలు, మూతపడుతున్న పాఠశాలలు, ఉక్కిరిబిక్కిరవుతున్న ఆస్పత్రులు, ప్రాణాపాయ స్థాయికి చేరుతున్న ఉష్ణోగ్రతలు.. చివరికి రాజకీయ పార్టీలను కూడా రెండు వర్గాలుగా విడగొట్టాయి. ఏసీలు అవసరమా? వద్దా? అన్న అంశమే ఇప్పుడు ఆ దేశ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. ఆ దేశమే ఫ్రాన్స్. గత కొన్ని రోజులుగా అక్కడ నమోదవుతున్న తీవ్ర ఉష్ణోగ్రతలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఈ వారం ఏకంగా 40 డిగ్రీల సెల్సియస్‌కు చేరువైన ఉష్ణోగ్రతలు నమోదవగా.. ఫ్రాన్స్ చరిత్రలోనే అత్యంత వేడిగా నమోదైన రోజు కూడా ఇదేనని అధికారులు వెల్లడించారు. వేడి తీవ్రతతో వేలాది పాఠశాలలు తాత్కాలికంగా మూతపడగా.. ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది, రోగులు ఉక్కపోతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా పోర్టబుల్ ఏసీల కొనుగోళ్లు ఒక్కసారిగా పెరిగిపోయాయి. పిల్లలు కొంతసేపైనా తరగతి గదుల్లో ఉండేందుకు, అపార్ట్‌మెంట్లలో నివసించే ప్రజలు రాత్రిపూట నిద్రపోయేందుకు ఏసీలే మార్గమవుతున్నాయి. అయితే ఇక్కడే రాజకీయ చర్చ మొదలైంది. ప్రతిపక్షం మాత్రం ఈ వేడి పరిస్థితులను ప్రధాన అస్త్రంగా మార్చుకుంది. కుడిపక్ష (రైట్ వింగ్) నాయకురాలు మరీన్ లె పెన్.. దేశంలోని అన్ని పాఠశాలలు, ఆస్పత్రుల్లో తక్షణమే ఏసీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాదు.. కోట్లాది కుటుంబాలు తమ ఇళ్లలో ఏసీలు అమర్చుకునేందుకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ప్రతిపాదించారు. ప్రజల ప్రాణాల కంటే పర్యావరణ సిద్ధాంతాలు ముఖ్యమా? అంటూ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తున్నారు. అదే సమయంలో పర్యావరణవాదులు, గ్రీన్ పార్టీ తమ పాత వైఖరిని కొంత సవరించుకున్నాయి. ఇప్పటివరకు ఏసీలను తీవ్రంగా వ్యతిరేకించిన ఆ పార్టీ.. ప్రస్తుత తీవ్ర ఉష్ణోగ్రతల నేపథ్యంలో కనీసం పాఠశాలలు, ఆస్పత్రుల్లో మాత్రం శీతలీకరణ సదుపాయాలు తప్పనిసరి అని అంగీకరించింది. అయితే దేశవ్యాప్తంగా విచ్చలవిడిగా ఏసీల వినియోగాన్ని ప్రోత్సహించడాన్ని మాత్రం వ్యతిరేకిస్తోంది. అధిక విద్యుత్ వినియోగం, గ్రీన్‌హౌస్ వాయువుల విడుదల, నగరాల్లో వేడి మరింత పెరగడం వంటి పర్యావరణ సమస్యలను గుర్తు చేస్తూ జాగ్రత్తలు అవసరమని చెబుతోంది. మరోవైపు అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ ప్రభుత్వం సమతుల్య వైఖరిని అవలంబిస్తోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో అవసరమైన చోట ఏసీల వినియోగాన్ని సమర్థిస్తూనే.. దేశమంతా ఏసీలను విస్తృతంగా ప్రోత్సహించే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. భవనాల్లో మెరుగైన ఇన్సులేషన్, సహజ గాలి ప్రసరణ, పచ్చదనం పెంపు వంటి శాశ్వత పరిష్కారాలకే ప్రాధాన్యం ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఆస్పత్రులు, పాఠశాలలు వంటి కీలక ప్రాంతాల్లో శీతలీకరణ సదుపాయాలు అనివార్యమనే విషయాన్ని కూడా అంగీకరిస్తోంది. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో కేవలం 25 శాతం ఇళ్లలో మాత్రమే ఏసీలు ఉన్నాయి. అదే స్పెయిన్, ఇటలీల్లో ఈ సంఖ్య 50 శాతం కాగా.. అమెరికా, జపాన్‌లలో దాదాపు 90 శాతం ఇళ్లలో ఏసీలు ఉన్నాయి. దీంతో పెరుగుతున్న వేడి పరిస్థితుల్లో ఫ్రాన్స్ కూడా తన పాత విధానాన్ని మార్చక తప్పదనే అభిప్రాయం బలపడుతోంది. మొత్తానికి.. ఒకప్పుడు పర్యావరణ పరిరక్షణ పేరుతో ఏసీలను దూరంగా ఉంచిన ఫ్రాన్స్.. ఇప్పుడు అదే ఏసీల అవసరంపై రాజకీయంగా, సామాజికంగా కొత్త చర్చను ఎదుర్కొంటోంది. వాతావరణ మార్పుల తీవ్రత పెరుగుతున్న కొద్దీ.. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలా? లేక ప్రజల ప్రాణాలను కాపాడేందుకు శీతలీకరణ సదుపాయాలను విస్తరించాలా? అనే ప్రశ్న ఇప్పుడు ఫ్రాన్స్ రాజకీయాల్లోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది.

## ‘మెటాలో ఇక భారీ తొలగింపులు ఉండకపోవచ్చు’




సోషల్ మీడియా దిగ్గజం మెటా కృత్రిమ మేధస్సు ఆధారిత సంస్థగా రూపాంతరం చెందే క్రమంలో ఉద్యోగులకు సంబంధించి కొన్ని పొరపాట్లు జరిగాయని దాని అధినేత మార్క్ జుకర్‌బర్గ్ అంగీకరించారు. అంతర్గత మెమోలో ఉద్యోగులను ఉద్దేశించి, వేగంగా మారుతున్న ఏఐ ప్రపంచంలో ఇలాంటి సవాళ్లు సహజమని జుకర్‌బర్గ్ పేర్కొన్నారు. “ఈ మార్పుల సంక్లిష్టత దృష్ట్యా మేము తప్పులు చేశాం. భవిష్యత్తులో కూడా కొన్ని తప్పిదాలు జరిగే అవకాశం ఉంది” అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం మెటా సంస్థ తన వ్యాపార వ్యూహాన్ని పూర్తిగా ఏఐ చుట్టూ పునర్వ్యవస్థీకరిస్తోంది. ఇందుకోసం డేటా సెంటర్లు, ఏఐ మౌలిక సదుపాయాలు, సూపర్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టులపై వందల బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతోంది. ఈ క్రమంలో సంస్థలో విస్తృత స్థాయి పునర్నిర్మాణం చేపట్టింది. మే నెలలో ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 శాతం ఉద్యోగులను తొలగించగా, మరో 7,000 మంది ఉద్యోగులను ఏఐ సంబంధిత బృందాలకు బదిలీ చేసింది. అయితే ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనలను తగ్గించే ప్రయత్నంలో జుకర్‌బర్గ్ కీలక హామీ ఇచ్చారు. “ఈ ఏడాది సంస్థవ్యాప్తంగా మరోసారి భారీ స్థాయి ఉద్యోగ కోతలు ఉంటాయని మేము భావించడం లేదు” అని స్పష్టం చేశారు. ప్రపంచ పరిస్థితులు వేగంగా మారుతున్నందున అతిగా హామీలు ఇవ్వలేనప్పటికీ, సంస్థాగత స్థిరత్వాన్ని కాపాడటమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఏఐ మోడళ్ల శిక్షణ కోసం బదిలీ చేసిన ఉద్యోగులకు కొత్త అవకాశాలు కల్పించేందుకు సంస్థ కృషి చేస్తోందని ఆయన వెల్లడించారు. అవసరమైతే కొన్ని విభాగాల్లో తగ్గించిన సిబ్బందిని తిరిగి ఇతర బృందాలకు మార్చే అవకాశమూ ఉంటుందని చెప్పారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉద్యోగుల నైపుణ్యాలను వినియోగించుకోవడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, మెటాలో జరిగిన ఏఐ ఆధారిత పునర్వ్యవస్థీకరణపై కొంత అసంతృప్తి కూడా వ్యక్తమవుతోంది. కొత్తగా ఏర్పాటైన ఏఐ విభాగాల్లో పని స్వరూపం, బాధ్యతలపై కొందరు ఉద్యోగులు అసహనం వ్యక్తం చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పెంచేందుకు జూలైలో భారీ ఏఐ హ్యాకథాన్, టీమ్ ఈవెంట్లు నిర్వహించేందుకు సంస్థ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఏఐ పోటీలో ముందంజలో నిలవాలన్న లక్ష్యంతో మెటా దూసుకెళ్తున్నప్పటికీ, ఉద్యోగుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం, సంస్థాగత మార్పులను సమతుల్యం చేయడం కంపెనీకి ఇప్పుడు అతిపెద్ద సవాలుగా మారింది.

## మా ఏఐ మాకే సొంతం..




ఏఐని నియంత్రిస్తున్న దేశాలు రూటు మారుస్తున్నాయి. ఇప్పటిదాకా చిప్‌లను తమ చెప్పుచేతల్లో పెట్టుకోవటంపై దృష్టి పెట్టినా... ఇపుడు ఏఐ మోడల్స్‌నూ నియంత్రించే చర్యలు మొదలెట్టాయి. అమెరికా ప్రభుత్వం ఆదేశించిన మీదట... ఆంథ్రోపిక్ సంస్థ తన క్లాడ్‌లో మైథోస్--5, ఫేబుల్--5 మోడళ్లను ఇతర దేశాల్లో ఎవరూ వాడకుండా నిషేధించటం... ఒక ఆరంభం మాత్రమే. అత్యాధునిక ఏఐ మోడళ్లను స్వదేశంలో తప్ప ఇంకెక్కడా వాడకుండా చేయటం ద్వారా ఏఐపై గుత్తాధిపత్యం సాధించాలనేది అమెరికా వ్యూహం కావచ్చునేది నిపుణుల మాట. ఇలాంటి చర్యలతో ఏఐ వాడకంలో అంతరాలు తారస్థాయికి చేరుతాయి కాబట్టి భారతదేశం ఏఐ మిషన్‌ను ఆరంభించి, రూ.50వేల కోట్లు కేటాయించాలని టెక్నోక్రాట్ మోహన్‌దాస్ పాయ్ ప్రధాని మోదీని అభ్యర్థి?థంచటం గమనించాల్సిన విషయం. అమెరికా నిషేధం నేపథ్యంలో అసలు ఈ మైథోస్--5, ఫేబుల్--5 ఏం చేస్తాయి? నిషేధంతో నష్టాలేంటి? అమెరికా చెబుతున్న భద్రత కారణాలు నిజమేనా?ఇవన్నీ విశ్లేషించేదే ఈ ప్రత్యేక కథనం...

అమెరికాలో మినహా విదేశాల్లో యాక్సెస్ లేకుండా నిషేధించిన మైథోస్, ఫేబుల్ మోడళ్లు అత్యాధునికమే కాదు. శక్తిమంతమైనవి కూడా. ప్రత్యేకించి మైథోస్--5 ఉపయోగించి సైబర్ సెక్యూరిటీని ఉల్లంఘించవచ్చు. ఎదురుదాడులు చేయొచ్చు. అందుకే గ్లాస్‌వింగ్ లాంటి కార్యక్రమాల ద్వారా దీని వాడకాన్ని కొన్ని సంస్థలకే అందించింది ఆంథ్రోపిక్. మైథోస్‌లోని ఫీచర్లన్నీ ఉండి... కొన్ని నియంత్రణలతో అందరికీ అందించిన మోడల్ ఫేబుల్. ఒక్కమాటలో చెప్పాలంటే మైతోస్--5 రేసింగ్ కార్ అయితే... సాధారణ రోడ్లపై తిరగటానికి ఆవిష్కరించిన దాని లీగల్ వెర్షనే ఫేబుల్--5.

మైథోస్--5 ఎందుకు స్పెషల్ అంటే?

అటానమస్ కోడింగ్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, సెక్యూరిటీ అనాలిసిస్, దీర్ఘ కాలిక రీజనింగ్, శాస్త్రీయ పరిశోధనల్లో సాయం విషయంలో మైథోస్‌కు అసాధారణమైన సామర్థ్యాలున్నట్లు ఇప్పటికే వెల్లడైంది.

-ఇక ఫేబుల్ మోడళ్ల విషయానికొస్తే...

అత్యంత భారీ సాఫ్ట్‌వేర్ కోడ్ బేస్‌లను మైగ్రేట్ చేయడానికి

కొన్నేసి గంటల పాటు రెగ్యులర్‌గా అటానమస్ పనులు చేయటానికి...

అడ్వాన్స్‌డ్ కోడింగ్, ఇంజినీరింగ్ టాస్క్‌లు చేయటానికి వాడొచ్చు.

- నిషేధం వల్ల నష్టాలేంటి?

ఆంథ్రోపిక్ విడుదల చేసిన అత్యంత శక్తిమంతమైన మోడళ్లను అమెరికా వెలుపల ఎవరూ యాక్సెస్ చేసుకోలేరు. మెరుగైన కోడ్‌ను జనరేట్ చేయటం... బగ్స్‌ను కనిపెట్టడం... భారీస్థాయి సాఫ్ట్‌వేర్ మైగ్రేషన్లను ఈజీగా చేసే సామర్థ్యాన్ని డెవలపర్లు కోల్పోతారు.

సైబర్ సెక్యూరిటీలోని లోపాలను కనిపెట్టడానికి ఉపయోగపడే అత్యంత ఆధునిక టూల్స్‌ను పరిశోధకులు వాడలేరు.

అన్నిటికన్నా ప్రధానం... అమెరికా వెలుపల ఉండేవారికి అమెరికాలో ఉండేవారితో పలు అంశాల్లో పోటీపడే సామర్థ్యం తగ్గిపోతుంది. అమెరికన్ కంపెనీలకు ప్రొడక్టివిటీ అడ్వాంటేజ్ పెరిగి... విదేశాల్లోని స్టార్టప్‌ల ఇన్నోవేషన్ సామర్థ్యం స్లో అవుతుంది. అడ్వాన్స్‌డ్ సెమీ కండక్టర్ల మాదిరి ఏఐ సామర్థ్యాలపై కూడా కొన్ని దేశాల ఆధిపత్యం కొనసాగుతుంది.

భారత్‌కు ఇబ్బందులేంటి?


భారత్‌కు ఇది చాలా ప్రధానమైన అంశం. ఎందుకంటే అత్యంత ఆధునికమైన అడ్వాన్స్‌డ్ అమెరికన్ ఏఐ మోడళ్ల యాక్సెస్ మన స్టార్టప్‌లకు ఉండదు. మన సైబర్‌సెక్యూరిటీ సంస్థలు అత్యాధునిక టూల్స్‌ను కోల్పోతాయి. పైపెచ్చు నిషేధం ఎక్కువకాలం కొనసాగితే మన సాఫ్ట్‌వేర్ సంస్థల పోటీ సామర్థ్యం తగ్గొచ్చు. నిశితంగా చూస్తే ఇప్పటిదాకా ప్రభుత్వాలు ఏఐ చిప్‌లను, సెమీకండక్టర్ పరికరాలను, సూపర్ కంప్యూటర్ల హార్డ్‌వేర్‌ను మాత్రమే నియంత్రించాయి. ఇపుడు ఏఐ మోడల్‌ను సైతం అమెరికా ఓ సాఫ్ట్‌వేర్‌లా కాకుండా కీలకమైన మిలిటరీ టెక్నాలజీలా చూడటం ఆరంభించింది. ఈ కారణాల వల్లే అమెరికా మోడళ్లపై పూర్తిగా ఆధారపడకుండా భారత్‌కు సొంత ఏఐ మోడళ్లు ఉండాలని మోహన్‌దాస్ పాయ్ వంటి టెక్నోక్రాట్లు చేస్తున్న వాదనకు బలం చేకూరుతోంది. ఈ ఏఐ నియంత్రణ మున్ముందు మరిన్ని మలుపులు తిరుగుతుందన్నది కాదనలేని నిజం.

### ఆంథ్రోపిక్ కొత్త ఏఐ మోడళ్లు వెనక్కి

వాషింగ్టన్: ట్రంప్ విధానాలతో దేశాలు మాత్రమేకాదు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు సైతం ఇబ్బందులు పడుతున్నాయి. కోట్ల రూపాయలు ఖర్చుచేసి పరిశోధన పూర్తిచేసి వినియోగదారులకు అందుబాటులోకి తెచి?చున అధునాతన కృత్రిమమేధ (ఏఐ) టూల్స్‌ను కంపెనీలు వెనక్కి(రీకాల్) చేయాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఆ జాబితాలో ఇప్పుడు ఏఐ దిగ్గజ సంస్థ ‘ఆంథ్రోపిక్’చేరింది. ప్రపంచవ్యాప్తంగా ఇటీవల అందుబాటులోకి తెచి?చన క్లాడ్ ఫేబుల్5, మైథోస్5 ఏఐ మోడళ్లను వెనక్కితీసుకుంటున్నట్లు ఆంథ్రోపిక్ శనివారం ప్రకటించింది. భద్రతా కారణాలు చూపి వీటిపై అమెరికా ప్రభుత్వం ఆంక్షలు విధించడంతో తప్పనిపరిస్థితుల్లో వీటిని మార్కెట్ నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆంథ్రోపిక్ ఒక ప్రకటనలో పేర్కొంది. “భద్రత లేని, క్షేమదాయకంకాని మోడళ్లపై ఆంక్షలు విధించే అధికారం ప్రభుత్వానికి ఉంది. కానీ అత్యంత భద్రమైన మా మోడళ్లకు ఏ సాంకేతిక లోపాల మాటున అడ్డుచెబుతున్నారో ప్రభుత్వం వివరిస్తే బాగుండేది. అప్పుడే ఈ ఆంక్షల ప్రక్రియ పారదర్శకంగా, స్వేచ్ఛగా జరుగుతుందని అంతా భావిస్తారు’అని ఆంథ్రోపిక్ తన అసహనం వ్యక్తంచేసింది.

## ఎలక్ట్రానిక్స్ రంగం రూ.14.4 లక్షల కోట్లు!

### 2030 నాటికి అంచనా
### మూడు రెట్లు పెరగనున్న ఈఎంఎస్ మార్కెట్
### విడిభాగాలు, డిజైన్, ఐపీపై దృష్టి సారించాలి
### కేపీఎంజీ ఇండియా నివేదిక అంచనా



ముంబై: ఎలక్ట్రానిక్స్ తయారీ సేవల (ఈఎంఎస్) రంగం వచ్చే ఐదేళ్లలో భారీగా విస్తరించనుంది. 2030 నాటికి మూడు రెట్లకు పైగా పెరిగి 150 బిలియన్ డాలర్లకు (సుమారు రూ.14.4 లక్షల కోట్లు) ఈఎంఎస్ మార్కెట్ చేరుకుంటుందని కేపీఎంజీ ఇండియా నివేదిక అంచనా వేసింది. దేశీ డిమాండ్‌కు తోడు ప్రభుత్వపరమైన ప్రోత్సాహకాలు. చైనాకు ప్రత్యామ్నాయంగా విశ్వసనీయమైన సరఫరా వ్యవస్థల కోసం అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపిస్తుండడం (చైనా ప్లస్ వన్ విధానం) ఈ మార్కెట్ విస్తరణకు దన్నుగా నిలవనున్నట్లు తెలిపింది. 2025లో ఈఎంఎస్ మార్కెట్ పరిమాణం 40--45 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు పేర్కొంది. అయితే ఈ రంగం వృద్ధి విస్తృతంగా కాకుండా పరిమితంగా ఉండడాన్ని ఎత్తి చూపించింది. అధిక విలువను తీసుకొచ్చే డిజైన్, విడిభాగాలు, మేధో హక్కుల (ఐపీ) పరంగా దేశీ సంస్థల పాత్ర పరిమితంగానే ఉన్నట్టు తెలిపింది. అదే సమయంలో మొబైల్, అధికంగా అమ్ముడుపోయే కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల అసెంబ్లింగ్‌కే భారత కంపెనీలు ఎక్కువగా పరిమితమైనట్టు వివరించింది. దీని స్థానంలో డిజైన్, తయారీ, ఐపీ, వ్యాల్యూ చైన్‌తో కూడిన సమగ్రమైన ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా భారత్ అవతరించాల్సిన అవసరాన్ని గుర్తు చేసింది.

### వృద్ధికి అపార అవకాశాలు..

అంతర్జాతీయ ఈఎంఎస్ మార్కెట్ 2025లో 640--650 బిలియన్ డాలర్లుగా ఉంటే, 2030 నాటికి ట్రిలియన్ డాలర్లకు పెరగనున్నట్టు కేపీఎంజీ నివేదిక అంచనా వేసింది. అనుసంధానత, ఎలక్ట్రిఫికేషన్, ఓఈఎం అవుట్‌సోర్సింగ్ ఈ మార్కెట్ విస్తరణకు దోహదం చేయనున్నట్టు తెలిపింది. అంతర్జాతీయంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం కేవలం ఖర్చులను నియంత్రించుకోవడం కంటే, నమ్మకమైన ప్రత్యామ్నాయ సరఫరా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడంపై ఎక్కువగా దృష్టి పెడుతున్నట్టు పేర్కొంది. దీంతో ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో భారత్ వాటా 5--6 శాతంగానే ఉండగా, ఇక్కడి నుంచి భారీ వృద్ధి సాధించడానికి బలమైన అవకాశాలు ఉన్నట్టు వెల్లడించింది.

### ఈ చర్యలు అవసరం..

ఎలక్ట్రానిక్స్ తయారీకి అవసరమైన కీలక విడిభాగాల కోసం భారత్ ఇప్పటికీ 80--95 శాతం మేర దిగుమతులపైనే ఆధారపడి ఉన్నట్టు ఈ నివేదిక వెల్లడించింది. దీనివల్ల ఇక్కడి కంపెనీల లాభాల మార్జిన్లు తగ్గిపోతున్నాయని.. దీన్ని అధిగమించడం అత్యంత ముఖ్యమని ఈ నివేదిక సూచించింది. సాధారణ ఎలక్ట్రానిక్స్ వస్తువుల తయారీ ద్వారా మార్కెట్ పరిమాణం పెరిగినప్పటికీ.. దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం క్లిష్టమైన సాంకేతికత కలిగిన ఆటోమోటివ్, ఇండస్ట్రియల్, ఏరోస్పేస్ రంగాలపై ఎక్కువగా దృష్టి సారించాలని పేర్కొంది. ఈ రంగాల్లో అధిక విలువ సృష్టికి అవకాశాలున్నట్టు వివరించింది. ఎలక్ట్రానిక్స్ తయారీలో తక్కువ వ్యయాలతో అంతర్జాతీయంగా భారత్ పోటీపడేందుకు కేవలం సామర్థ్య ఆధారితం కాకుండా నైపుణ్య ఆధారితంగా ఎదగాల్సి ఉందని పేర్కొంది. “ఇందుకోసం ప్రభుత్వం, తయారీ సంస్థలు సమన్వయంతో పనిచేయాలి. దేశీయంగా విడి భాగాల తయారీని పెంచడంతోపాటు కారి?మకుల్లో నైపుణ్యాలను పెంచాలి. ఇంజనీరింగ్--డిజైన్‌పై పెట్టుబడులు పెట్టడం, అంతర్జాతీయ విలువ ఆధారిత వ్యవస్థతో అనుసంధానం కావడంపై దృష్టి సారించాలి”అని ఈ నివేదిక సూచించింది.

## సముద్రంపై ఏఐ సామ్రాజ్యం!
## శామ్‌సంగ్ కొత్త ప్రయోగం

ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విస్తరిస్తున్న కొద్దీ డేటా సెంటర్ల అవసరం మరింతగా పెరుగుతోంది. అయితే భూమిపై స్థలం కొరత, భారీ విద్యుత్ అవసరాలు, శీతలీకరణ సమస్యలు టెక్ దిగ్గజాలకు సవాలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణ కొరియాకు చెందిన శామ్‌సంగ్ హెవీ ఇండస్ట్రీస్ సముద్రంపై తేలియాడే ఏఐ డేటా సెంటర్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది.

### మూడు సంస్థలు కలిసి..

తేలియాడే డేటా సెంటర్ల అభివృద్ధి కోసం శామ్‌సంగ్ హెవీ ఇండస్ట్రీస్, గ్రీకు షిప్పింగ్ సంస్థ క్యాపిటల్ క్లీన్ ఎనర్జీ క్యారియర్స్, సముద్ర భద్రతా ప్రమాణాల సంస్థ లాయిడ్స్ రెజిస్టర్ కలిసి సంయుక్త అభివృద్ధి ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇటీవల గ్రీస్‌లో జరిగిన ప్రముఖ అంతర్జాతీయ షిప్పింగ్ ఎగ్జిబిషన్ ‘పోసిడోనియా 2026’ సందర్భంగా ఈ ఒప్పందాన్ని ప్రకటించారు. ఇందు లో శామ్‌సంగ్ సాంకేతిక రూపకల్పన, నిర్మాణ బాధ్యతలు చేపట్టగా, క్యాపిటల్ పెట్టుబడులు, ప్రాజెక్టు అభివృద్ధిని పర్యవేక్షిస్తుంది. లాయిడ్స్ రిజిస్టర్ భద్రతా ధ్రువీకరణలు, నియంత్రణ అంశాలను చూసుకుంటుంది.

### డేటా సెంటర్లు సముద్రంపై ఎందుకు?

భారీ ఏఐ డేటా సెంటర్లకు విస్తారమైన స్థలం, అపారమైన విద్యుత్ సరఫరా, అధిక శీతలీకరణ వ్యవస్థలు అవసరం. అమెరికా, యూరప్ వంటి ప్రాంతాల్లో భూమి లభ్యత తగ్గిపోవడం, విద్యుత్ గ్రిడ్ కనెక్షన్ల ఆలస్యం కారణంగా కొత్త డేటా సెంటర్ల నిర్మాణం కష్టమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో సముద్రంలో లేదా నదులపై తేలియాడే డేటా సెంటర్లు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్నాయి. సముద్రపు నీటినే నేరుగా శీతలీకరణ కోసం వినియోగించడం వల్ల విద్యుత్ వినియోగం కూడా తగ్గే అవకాశం ఉంది.

### 50 మెగావాట్ల సామర్థ్యం.. వేలాది ఏఐ సర్వర్లు

శామ్‌సంగ్ అభివృద్ధి చేస్తున్న తొలి ఫ్లోటింగ్ డేటా సెంటర్ సామర్థ్యం 50 మెగావాట్లు గా ఉంటుంది. ఇది వేల సంఖ్యలో ఏఐ సర్వర్లను నడిపించే సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ కేంద్రం రెండు విధాలుగా విద్యుత్తును పొందగలదు. తీర ప్రాంతాలకు సమీపంలో ఉన్నప్పుడు సముద్ర అడుగు కేబుళ్ల ద్వారా విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానమవుతుంది. అవసరమైతే ద్రవీకృత సహజ వాయువు ఆధారిత సాలిడ్ ఆక్సైడ్ ఫ్యూయల్ సెల్స్ ద్వారా స్వయంగా విద్యుత్తు ఉత్పత్తి చేసుకునే సౌకర్యం కూడా ఉంటుంది.




### సర్వర్లకు సముద్రం సవాలే!

అయితే సముద్రంలో ఏఐ సర్వర్లను దీర్ఘకాలం నిర్వహించడం అంత సులభం కాదు. ఓడల కదలికలు, కంపనాలు, ఉప్పునీటి ప్రభావం, తేమ వంటి అంశాలు సున్నితమైన హార్డ్‌వేర్‌పై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ సవాళ్లను అధిగమించేందుకు శామ్‌సంగ్ హెవీ ఇండస్ట్రీస్, సూపర్‌మైక్రో సంస్థతో కలిసి పరిశోధనలు నిర్వహిస్తోంది. సముద్ర వాతావరణంలో సర్వర్ల పనితీరును పరీక్షించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

### షిప్పింగ్ పరిశ్రమకు కొత్త వ్యాపార అవకాశాలు

ఫ్లోటింగ్ డేటా సెంటర్లు షిప్పింగ్ పరిశ్రమకు కూడా కొత్త ఆదాయ మార్గాలను తెరవవచ్చు. ఇప్పటివరకు సరుకు రవాణాపైనే ఆధారపడిన ఓడ యజమానులు, భవిష్యత్తులో టెక్ కంపెనీలు, క్లౌడ్ సేవల సంస్థలకు డేటా సెంటర్ సామర్థ్యాన్ని దీర్ఘకాలిక లీజుకు ఇవ్వడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంది.

### మరిన్ని సముద్ర డేటా సెంటర్లు

ఈ రంగంలో శామ్‌సంగ్ ఒక్కటే కాదు. జపాన్‌కు చెందిన మిత్సుయి ఒ.ఎస్.కె. లైన్స్ , టర్కీకి చెందిన కర్పవర్‌షిప్ కలిసి 73 మెగావాట్ల తేలియాడే డేటా సెంటర్‌ను 2027 నాటికి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. చైనాలో షాంఘై సమీపంలో 24 మెగావాట్ల నీటి అడుగున డేటా సెంటర్ ఇప్పటికే పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో నాటిలస్ డేటా టెక్నాలజీస్ 6.5 మెగావాట్ల బార్జ్ ఆధారిత డేటా సెంటర్‌ను నిర్వహిస్తోంది.

## మోటోరోలా
## సరికొత్త ‘5జీ’ స్మార్ట్‌ఫోన్లు!




న్యూఢిల్లీ: భారత్‌లో లీడింగ్ కృత్రిమ మేధ (ఏఐ) స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ‘మోటోరోలా’ దేశీయ మార్కెట్లోకి సరికొత్త ఫీచర్లతో రెండు 5జీ స్మార్ట్‌ఫోన్లను ప్రవేశపెట్టింది. ‘మోటో జీ37’, ‘మోటో జీ37 పవర్’ పేర్లతో వస్తున్న మోడళ్లపై పరిమిత కాల ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తూ, భారీ డిస్కౌంట్లను అందుబాటులోకి తెచ్చింది. వినియోగదారుల బడ్జెట్‌కు తగినట్లుగా అత్యంత తక్కువ ధరకే ప్రీమియం తరహా ఫీచర్లు, అత్యుత్తమ బ్యాటరీ పర్ఫార్మెన్స్, మిలిటరీ గ్రేడ్ ల్యాబ్ సర్టిఫైడ్ రక్షణతో ఈ ఫోన్లను తీసుకొచి?చనట్లు కంపెనీ పేర్కొంది. ఈ స్మార్ట్‌ఫోన్లు ఆకర్షణీయమైన పాంటోన్ కలర్ ఆప్షన్లలో లభిస్తాయి.

### ఫీచర్లు ఇవే

మోటో జీ37, మోటో జీ37 పవర్.. ఈ రెండు ఫోన్లలోనూ 120హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్‌తో కూడిన భారీ 6.7 అంగుళాల డిస్‌ప్లేను అందించారు. సినిమాటిక్ ఆడియో అనుభూతిని అందించే వినూత్నమైన ‘డాల్బీ అట్మోస్’ స్టీరియో స్పీకర్లు ఉన్నాయి. ఫోటోగ్రఫీ కోసం గూగుల్ ఏఐ ఎడిటింగ్ టూల్స్ సపోర్ట్ చేసే ‘50ఎంపీ క్వాడ్ పిక్సెల్ ఏఐ కెమెరా’ను ఈ రెండు మోడళ్లలోనూ అమర్చారు. ముఖ్యంగా ‘మోటో జీ37 పవర్’ ఫోన్‌లో మూడు రోజుల పాటు నిరంతరాయంగా పనిచేసే భారీ 7000ఎంఏహెచ్ బ్యాటరీ, 33డబ్ల్యూ టర్బోపవర్ ఛార్జింగ్ సదుపాయం ఉన్నాయి. అలాగే ఇందులో శక్తివంతమైన మీడియాటెక్ డైమెన్సిటీ 6400 ప్రాసెసర్, 128జీబీ స్టోరేజ్, గరిష్టంగా 24జీబీ వరకు ర్యామ్ బూస్ట్ చేసుకునే ఆప్షన్ అందించారు. దీనికి రక్షణగా స్క్రీన్ పై గొరిల్లా గ్లాస్ 7ఐ, ఎంఐఎల్--ఎస్‌టీడీ--810 హెచ్ మిలిటరీ గ్రేడ్ సరి?టఫికేషన్, ఐపీ64 వాటర్--రెసిస్టెంట్ డిజైన్ ఉన్నాయి. స్మార్ట్ యూజర్ అనుభూతి కోసం గూగుల్ ‘జెమిని’, ‘సర్కిల్ టు సెర్చ్’ వంటి ఏఐ ఫీచర్లు ఇందులో ఇన్‌బిల్ట్‌గా వస్తాయి. ధరల విషయానికొస్తే: మోటో జీ37 బేసిక్ మోడల్ ప్రత్యేక పరిమిత కాల ఆఫర్ ధర రూ.13,999 గా ఉంది (దీని అసలు ధర రూ.14,999). ఇక ‘మోటో జీ37 పవర్’ మోడల్ 4జీబీం128జీబీ వేరియంట్ ప్రారంభ ధర రూ.15,999 గా ఉండగా , దీని టాప్ వేరియంట్ (8జీబీం128జీబీ) అసలు ధర రూ.21,999 కాగా.. రూ.2,000 బ్యాంక్ ఆఫర్‌తో రూ.19,999 కే లభిస్తుంది. వినియోగదారులు ఈ ఫోన్లను ఈ--కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్, మోటోరోలా అధికారిక వెబ్‌సైట్ తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న రిటైల్ స్టోర్ల ద్వారా కొనుగోలు చేయవచ్చు.

## త్వరలో నియోనాటల్, మల్టీ స్ట్రెచర్ అంబులెన్స్‌లు





న్యూ ఢిల్లీ: దేశంలో అత్యవసర వైద్య సేవలను మెరుగుపరిచేందుకు, రోగుల భద్రతను పెంపొందించేందుకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ అంబులెన్స్ ప్రమాణాలలో కీలక సవరణలను ప్రతిపాదించింది. ఈ మేరకు ఆటోమోటివ్ ఇండస్ట్రీ స్టాండర్డ్ (ఏఐఎస్)–125 నిబంధనలలో మార్పుల కోసం డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ ప్రతిపాదనల ప్రకారం అనారోగ్యంతో ఉన్న లేదా నెలలు నిండకుండా పుట్టిన శిశువుల సురక్షిత రవాణా కోసం ప్రత్యేకంగా 'నియోనాటల్ రోడ్ అంబులెన్స్'లను ప్రవేశపెట్టనున్నారు. అలాగే, ప్రమాదాలు, అత్యవసర సమయాల్లో ఒకేసారి ఎక్కువ మంది రోగులను తరలించేందుకు వీలుగా 'మల్టీ–స్ట్రెచర్ రోడ్ అంబులెన్స్'లను అందుబాటులోకి తేనున్నారు. రోడ్డు ప్రమాదాల్లో వాహనాల్లో చిక్కుకుపోయిన బాధితులను వెలికితీసేందుకు వీలుగా క్లాస్ బి, క్లాస్ సి, క్లాస్ డి కేటగిరీ అంబులెన్స్‌లలో రెస్క్యూ పరికరాలను తప్పనిసరి చేయనున్నారు. మరో ప్రధాన మార్పుగా ఎలక్ట్రిక్ అంబులెన్స్‌లలో వైద్య పరికరాల నిర్వహణ కోసం ప్రత్యేక పవర్ సోర్స్‌లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీనివల్ల ప్రయాణంలో వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగదు. ప్రజల సలహాలు, సూచనల అనంతరం ఈ సవరణలు తుది నోటిఫికేషన్ ద్వారా అమలులోకి రానున్నాయి.

## రాముడి సొమ్ముతో గర్ల్‌ఫ్రెండ్‌కు కానుకలు?



అయోధ్య: అయోధ్య రామాలయ కానుకల చోరీ వ్యవహారంలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అవినాష్ శుక్లా రూ. 15 లక్షలకు పైగా జరిపిన ఆర్థిక లావాదేవీలపై పోలీసులు దృష్టి సారించారు. ఈ సొమ్ము ఆలయ విరాళాల దొంగతనంతో ముడిపడి ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు తన స్నేహితురాలికి రూ. 2 లక్షల నగదుతో పాటు ఒక ఖరీదైన మొబైల్ ఫోన్‌ను బహుమతిగా ఇచ్చినట్లు విచారణలో తేలింది. ఈ డబ్బు మూలాలను పోలీసులు అన్వేషిస్తున్నారు. నిందితుని సోదరుడు అభిషేక్ తెలిపిన వివరాల ప్రకారం.. అవినాష్ డ్యూటీ ముగిసిన తర్వాత పలుమార్లు యోగా కేంద్రానికి నగదు తీసుకెళ్లడం గమనించినట్లు పేర్కొన్నారు. దీనిపై ప్రశ్నించగా నిందితుడు దాటవేసే సమాధానం ఇచ్చాడని వెల్లడించారు. ఈ ఘటనల నేపథ్యంలో రామాలయ ట్రస్ట్ విరాళాల లెక్కింపు గదిలో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఇకపై టేబుళ్లు, కుర్చీలకు బదులుగా నేలపై పరుపులు, ప్లైవుడ్ ఏర్పాటు చేసి నగదు లెక్కిస్తున్నారు. లెక్కింపు సమయంలో సిబ్బంది ఒకరితో ఒకరు మాట్లాడుకోకూడదని, క్యాంటీన్, బాత్రూమ్‌లకు తరచూ వెళ్లేవారిపై నిఘా ఉంచాలని ఆదేశించారు. నిఘా విభాగం సిబ్బంది కూడా విధి నిర్వహణలో సీట్లను వదిలి వెళ్లకూడదని స్పష్టం చేస్తూ, గది మొత్తాన్ని సీసీటీవీల పర్యవేక్షణలోకి తెచ్చారు.

## పార్కింగ్ భవనంపై నుంచి దూకి మహిళ ఆత్మహత్య



నోయిడా: ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలోని సెక్టార్ 18లో శనివారం రాత్రి ఒక మహిళ బహుళ అంతస్తుల కార్ పార్కింగ్ భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలిని సీతూ తల్వార్‌గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆమె కుటుంబ సభ్యులను సంప్రదించగా, ఆమె గత కొంతకాలంగా తీవ్ర మానసిక కుంగుబాటుతో బాధపడుతున్నట్లు వారు తెలిపారు. గతంలో కూడా ఆమె రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించిందని బంధువులు పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నారు. ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఢిల్లీ–ఎన్‌సీఆర్ పరిధిలో అత్యంత ప్రజాదరణ పొందిన షాపింగ్, వాణిజ్య కేంద్రమైన సెక్టార్ 18లో ఈ ఉదంతం చోటుచేసుకోవడంతో స్థానికుల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక విచారణలో ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు కనిపించలేదని, కేసు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. నోయిడా పరిధిలో ఇలాంటి ఘటనలు కలవరపెడుతున్నాయి. గతంలో సెక్టార్ 100లోని ఒక నివాస సముదాయంలో పారుల్ అగర్వాల్ (46) అనే మహిళ, అలాగే జనవరి 2026లో సెక్టార్ 104లో అనిల్ గార్గ్ అనే వ్యక్తి కూడా తీవ్ర మానసిక ఒత్తిడి, వ్యక్తిగత కారణాల వల్ల ఆత్మహత్య చేసుకున్నారు.


## వ్యూహకర్తగా రిటైర్మెంట్?.. జనాల మధ్యలో పీకే



పట్నా: ఎన్నికల వ్యూహకర్తగా పేరుగాంచిన ప్రశాంత్ కిశోర్ (పీకే) ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగడానికి సిద్ధమవుతున్నారు. బీహార్‌లోని ప్రతిష్టాత్మక బాంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జూలై 30న జరగనున్న ఉపఎన్నికలో జన్ సూరజ్ పార్టీ తరపున ఆయన పోటీ చేయడం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. శనివారం జరిగిన పార్టీ కోర్ కమిటీ సమావేశంలో దీనిపై కీలక చర్చ జరిగింది. గతంలో నరేంద్ర మోదీ, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ వంటి అగ్రనేతలను అధికార పీఠంపై కూర్చోబెట్టిన ప్రశాంత్‌కిశోర్.. 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో స్వయంగా పోటీ చేయకుండా వ్యూహాత్మక తప్పిదం చేశారనే విమర్శలు ఉన్నాయి. ఆ ఎన్నికల్లో జన్ సూరజ్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఈ నేపథ్యంలో, బీజేపీకి బలమైన కోటగా భావించే బాంకీపూర్ స్థానాన్ని ఎంచుకోవడం ద్వారా పీకే తన రాజకీయ విశ్వసనీయతను నిరూపించుకోవాలని భావిస్తున్నారు. ఈ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహించిన నితిన్ నవీన్ రాజ్యసభకు వెళ్లడంతో ఇక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. ఉపాధి, విద్య, వలసలు వంటి స్థానిక సమస్యలపై పీకే ఇక్కడ ప్రచారం చేయనున్నారు. ఇక్కడ గెలిస్తే బీహార్ రాజకీయాల్లో ఆయన కీలక ప్రత్యామ్నాయంగా ఎదుగుతారని, ఒకవేళ ఓడిపోయినా బీజేపీ గడ్డపై పోరాడారనే గుర్తింపు లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నడకకు నజరానా!

### పలు దేశాల్లో సరికొత్త ట్రెండ్
### నడిచినా, వ్యాయామం చేసినా
### బహుమతులు..ప్రోత్సాహకాలు
### వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు
### వినూత్న పద్ధతులు
### రోజూ 20–30 నిమిషాలు నడిస్తే
### దీర్ఘకాలిక జబ్బులకు 40శాతం వరకు చెక్!



రోజుకు కేవలం 20 నిమిషాల నడక లేదా శారీరక వ్యాయామం. ఇది మీ ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, మీ జేబును కూడా నింపుతుంది! వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా.. ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు ఈ కొత్త ట్రెండ్ నడుస్తోంది. ప్రజలను శారీరక వ్యాయామం వైపు మళ్లించేందుకు, తద్వారా వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు పలు దేశాల్లో ప్రభుత్వాలు వినూత్న పథకాలను ప్రవేశపెడుతున్నాయి. నిర్ణీత సమయం పాటు నడిచే లేదా వ్యాయామం చేసే పౌరులకు నగదు బహుమతులు, షాపింగ్ వోచర్లు తదితర ప్రోత్సాహకాలను నేరుగా అందిస్తున్నాయి. ఈ జాబితాలో సింగపూర్, దుబాయ్ (యూఏఈ), కెనడాలతో పాటు కొత్తగా యునైటెడ్ కింగ్‌డమ్ చేరింది.

### ఏటా 2,700 కోట్ల డాలర్ల భారం

ఆధునిక జీవనశైలి కారణంగా ప్రపంచవ్యాప్తంగా గుండెజబ్బులు, మధుమేహం, ఊబకాయం వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయి. దీనివల్ల ప్రభుత్వ వైద్య బడ్జెట్లపై పెనుభారం పడుతోంది. శారీరక వ్యాయామం కొరవడినందున ప్రపంచవ్యాప్తంగా ప్రజారోగ్య సంరక్షణ వ్యవస్థలకు ప్రతి ఏటా సుమారు 2,700 కోట్ల డాలర్ల నష్టం జరుగుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. పౌరులు రోజుకు 30 నిమిషాలు నడక తదితర శారీరక వ్యాయామాలు చేస్తే, ఈ దీర్ఘకాలిక వ్యాధులను 40 శాతం వరకు అరికట్టవచ్చని స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఇప్పుడు వ్యాయామానికి ప్రోత్సాహకాలు ఇవ్వడంపై పలు దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి.

### నెలలో 42 కి.మీ. నడక

ఆరోగ్యం కోసం అనుదినం నడిచే దేశ పౌరులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని యునైటెడ్ కింగ్‌డమ్ ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. వచ్చే జనవరిలో ప్రారంభం కానున్న 'మూవ్‌మెంట్ 26.2'అనే నడక సవాలు కార్యక్రమానికి ఒలింపిక్స్ పతక విజేత సర్ బ్రెండన్ ఫోస్టర్ నాయకత్వం వహిస్తున్నారు. ఇందులో పాల్గొనేవారు రోజుకు కనీసం 20 నిమిషాలు (1.4 కి.మీ.) నడిస్తే, నెలలో 42 కిలోమీటర్లు (పూర్తి మారథాన్ దూరం) నడవగలుగుతారు. తమ నడక వివరాలను ఆన్‌లైన్‌లో లేదా ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌ల ద్వారా నమోదు చేసుకోవాలి. నడక సవాలును పూర్తిచేసిన వారికి డిస్కౌంట్ వోచర్లు, ఇతర బహుమతులు లభిస్తాయి. 'ఇది నిజంగా ఒక సరళమైన, సాధించదగిన, అర్థవంతమైన ప్రయోజనాలందించే సవాలు..'అని బ్రిటన్ ఆపద్ధర్మ ప్రధాని కీర్ స్టార్మర్ అభివర్ణించారు. మన దేశంలో కేంద్ర ప్రభుత్వం 'ఫిట్ ఇండియా'ప్రచారోద్యమాన్ని నడుపుతున్నప్పటికీ.. పౌరులకు నేరుగా ప్రభుత్వ పరంగా ఎలాంటి ఆర్థిక బహుమతులు అందటం లేదు. అయితే దేశంలోని కొన్ని ప్రైవేట్ ఆరోగ్య బీమా కంపెనీలు, కొన్ని ఫిట్‌నెస్ యాప్‌లు రోజువారీ నడక లక్ష్యాలను చేరుకుంటే ప్రీమియం తగ్గింపులు, రివార్డ్ పాయింట్లను ఇస్తున్నాయి.

### ఏ దేశంలో ఎంత నడక, ఎలాంటి ప్రోత్సాహకాలు?

' సింగపూర్ నేషనల్ స్టెప్స్ చాలెంజ్ (హెల్దీ 365 యాప్): రోజుకు 5,000--10,000 అడుగులు లేదా 20 నిమిషాల శ్రమ/ సూపర్ మార్కెట్ వోచర్లు, ఉచిత రవాణా (సబ్‌వే/బస్) పాస్‌లు

' యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) ఎన్‌హెచ్‌ఎస్ బెటర్ హెల్త్ (పైలట్ ప్రాజెక్ట్): రోజుకు 20--30 నిమిషాల చురుకైన నడక/ షాపింగ్ డిస్కౌంట్లు, ఉచిత సినిమా టికెట్లు, జిమ్ వోచర్లు

' దుబాయ్ (యూఏఈ) దుబాయ్ ఫిట్‌నెస్ చాలెంజ్ (30?x30): ప్రతిరోజూ 30 నిమిషాల చొప్పున నెల వ్యాయామం/ ప్రత్యేక డిస్కౌంట్ కూపన్లు, లక్కీ డ్రా ద్వారా బహుమతులు

' కెనడా పార్టిసిప్ యాక్షన్ (ప్రభుత్వ నిధులు): నిర్దేశిత వారపు / నెలవారీ ఫిట్‌నెస్ లక్ష్యాలు సాధించాలి/స్పోర్ట్స్ గియర్, బ్రాండెడ్ వస్తువులు గెలుచుకునే అవకాశం

# ప్రపంచ శక్తిగా 'యువ భారత్'

### టేలర్ కోవెన్, ప్రఖర్ గుప్తా





ప్రపంచ దేశాల్లో పెరిగిన ఇండియా ప్రాధాన్యం, చైనా ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లు, ప్రపంచవ్యాప్త జననాల రేటు క్షీణత వంటి కీలక అంశాలను ప్రముఖ ఆర్థికవేత్త టేలర్ కోవెన్ ఈ పాడ్‌కాస్ట్‌లో చర్చించారు. సాంకేతిక రంగంలో ఏఐ అభివృద్ధి వేగానికీ-- మానవ వ్యవస్థల నెమ్మదితనానికీ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని విశ్లేషించారు:

### సవాళ్లున్నా అవకాశాలు ఎన్నో!

ఇండియా ప్రాథమికంగా లాభదాయకమైన స్థితిలో ఉంది. చైనా కోల్పోతున్న యువ జనాభా బలాన్ని ఇండియా కలిగి ఉంది. ఎంతో నైపుణ్యం ఉండి, ఇంగ్లి ష్‌లో మాట్లాడగలిగే సాంకేతిక రంగానికి చెందిన భారతీ యులు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్నారు. చైనాకు వ్యతిరేకంగా ఒక దృఢమైన శక్తిగా ఇండియా విజయం సాధించాలని అమెరికా, దాని మిత్రదేశాలు గట్టిగా కోరు కుంటున్నాయి. అయితే, మౌలిక సదుపాయాల కొరత, ప్రభుత్వ నిబంధనల వల్ల జరుగుతున్న జాప్యం, వందల కోట్ల మంది ప్రజలకు నాణ్యమైన ఉపాధిని కల్పించడం వంటి పెద్ద అంతర్గత సవాళ్లను భారతదేశం ఇంకా ఎదుర్కొంటూనే ఉంది.

### వృద్ధాప్య సంక్షోభంలో 'డ్రాగన్'

నేను చైనా వైపు చూసినప్పుడు, ఒకప్పుడు అద్భుతమైన వృద్ధిని సాధించి, ప్రస్తుతం అలవిమాలిన నిర్మాణాత్మక సమస్యలను ఎదుర్కొంటున్న దేశం నాకు కనిపిస్తుంది. వారి భారీ రియల్ ఎస్టేట్ మార్కెట్ సంక్షోభం, వేగంగా వృద్ధాప్యానికి చేరుకుంటున్న జనాభా, తీవ్రమైన రాజ కీయ కేంద్రీకరణల వల్ల వారు ఇకపై ఎవరూ ఆపలేనంత వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగే పరిస్థితి లేదు. చైనా ప్రపంచ వ్యవస్థను శాసిస్తుందని అనేవారు ఉంటే ఉండొచ్చు. వాస్తవానికి చైనా తన ఆర్థిక ఒత్తిళ్లు, తగ్గిపోతున్న కార్మిక శక్తిని నెట్టుకురావటం అనే సమస్యలతో సతమతమవుతోంది. వారు ఒక బలమైన శక్తి అనడంలో సందేహం లేదు, కానీ వారిని ఎవరూ ఎదిరించలేనంత మహా బలవంతులుగా భావించాల్సిన అవసరమైతే లేదు.

### పిల్లలు వద్దనుకుంటున్నారు!

విశ్వవ్యాప్తంగా జననాల రేటులో ఒక భారీ క్షీణతను మనం ఇప్పుడు చూస్తున్నాం. ఇది కేవలం ఆర్థికపరమైన సమస్య మాత్రమే కాదు ఒక సాంస్కృతిక సమస్య కూడా. సమాజాలు మరింత సంపన్నంగా మారి, వ్యక్తు లకు మరింతగా వ్యక్తిగత స్వేచ్ఛ లభిస్తున్న కొద్దీ, పిల్ల లను కనడం వల్ల కోల్పోయే ఇతర అవకాశాలకు ప్రాధాన్యమివ్వటం అనేది విపరీతంగా పెరిగిపోతోంది. ఇది 'ఎంపికల వల్ల వచ్చిన సంక్షోభం'. ఇది రాబోయే శతాబ్దంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మార్చేయ బోతోంది.

### ఏఐ వేగాన్ని అందుకోలేకున్నాం!

ప్రజలు లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్.ఎల్.ఎం.)కు ఉన్న అద్భుతమైన తెలివితేటలను చూసి, మన జీవితా ల్లోని ప్రతిదీ రాత్రికి రాత్రే మారిపోతుందని అనుకుంటారు. కానీ వారు మర్చిపోతున్న విషయం ఏంటంటే, ఏఐ ఇంకా మన ప్రస్తుత ప్రపంచంలోని భౌతిక, ప్రభుత్వ నిబంధనల పరిమితుల్లోనే పనిచేయాల్సి ఉంటుంది. ఒక వ్యాపార సంస్థ కొత్త ఏఐ పని విధా నాన్ని అమలు చేయాలనుకుంటే, వారు ఇప్పటికీ ప్రభుత్వ నిబంధనల అనుమతులు, పాత సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లు, సిబ్బంది అలసత్వం వంటి వాటిని దాటుకుని రావాల్సి ఉంటుంది.

### 'మనసున మనసై'తేనే విలువ

ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్న ఎవరికైనా మేధోశక్తి ఉచితంగా, సులభంగా లభించే ఈ రోజుల్లో, సాధారణ ఐక్యూకి పూర్వపు గుర్తింపు, విలువ తగ్గిపోతాయి. సాంకేతిక రంగాలలో సగటు మానవుడి కంటే ఒక యంత్రం మెరుగ్గా ఆలోచించగలిగినప్పుడు, ఇక సమాజంలో అరుదైనదిగా ఏది మిగులుతుంది? నా దృష్టిలో దానికి సమాధానం ఆకర్షణీయమైన వ్యక్తిత్వం, నమ్మశక్యత, విభిన్న విషయాలను సమన్వయం చేసే నైపుణ్యం, లోతైన మానవ సంబంధాలే. కంప్యూటర్ కోడింగ్ ద్వారా సృష్టించలేనివి లేదా స్క్రీన్ ద్వారా అనుకరించ లేనివి మాత్రమే భవిష్యత్తులో అత్యంత విలువైనవిగా మారుతాయి.

# జపాన్‌తో 'మిత్రలాభం'



శిఖరాగ్ర సమావేశాలకు దౌత్యంలో ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. రెండు దేశాల మధ్య ఆ స్థాయి సమావేశం జరిగిందంటే ఆ దేశాల అధినేతలు నేరుగా మాట్లాడుకుని, సంక్లిష్ట సమస్యల పరిష్కార సాధనకు కృషి చేస్తున్నారనీ, ఈ క్రమంలో ఎంతో జాప్యం చోటు చేసుకునే అధికారస్వామ్య ప్రమేయాన్ని అధిగమించదల్చుకున్నారనీ అర్థం. జపాన్ ప్రధాని సనే తకాయిచి మన దేశంలో మూడు రోజులు పర్యటించి శుక్రవారం వెళ్లారు. ప్రధాని నరేంద్ర మోదీతో శిఖరాగ్ర సమావేశం జరిపారు. ఈ పర్యటనలో కృత్రిమ మేధ(ఏఐ), ఇంధనం, రక్షణరంగం, ఖనిజాల వెలికితీత తదితర రంగాల్లో 17 ఒప్పందాలు కుదిరాయి. ఇందులో రక్షణ సాంకేతికతల్లో అత్యంతాధునికమైన 'యూనికార్న్' ప్రాజెక్టు ఒప్పందం అన్నివిధాలా ప్రత్యేకమైనది. యుద్ధ నౌకలపై వేర్వేరు అవసరాల కోసం వినియోగించే ఉపగ్రహ కమ్యూనికేషన్, రాడార్, నావిగేషన్, రేడియో కమ్యూని కేషన్ వంటి పనుల కోసం విడివిడిగా యాంటెన్నాలుంటాయి. యుద్ధసమయాల్లో ఇవి చిక్కులు తెస్తాయి. శత్రువుల రాడార్లకు సులభంగా దొరికిపోతాయి. యూనికార్న్ సాంకే తికతలో ఈ యాంటెన్నాలన్నీ ఒకే ఒకదాన్లో ఒదిగిపోతాయి. శత్రు నౌకలకు చిక్కకుండా, వాటి ఆనుపానుల్ని తెలుసుకోవటంలో దీని పని తీరు అద్భుతం. వచ్చిపడే క్షిపణుల్ని చాలా ముందే పసిగట్టడం, ఎదురుదాడికి అవకాశం ఇవ్వటం దీని ప్రత్యేకత. ఈ యూనికార్న్ మాస్ట్‌లను భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బెల్) ద్వారా దేశీయంగా తయారు చేసేందుకు జపాన్ సంసిద్ధత తెలిపింది. రెండో ప్రపంచ యుద్ధానంతరం రక్షణ ఎగుమతుల జోలికి పోవద్దని జపాన్ తీసుకున్న నిర్ణయాన్ని ఇటీవలే తకాయిచీ సడలించారు. అమెరికా విధిస్తున్న అడ్డగోలు సుంకాలు, పశ్చిమాసియాలో ఏర్పడిన అనిశ్చితిరెండు దేశాలనూ సమంగా పీడిస్తున్నాయి. ఈ దశలో పరస్పర సహకారం మరింతగా పెరిగితే ఈ పరిస్థితిని అధిగమించవచ్చునన్న అభిప్రాయం రెండు దేశాలకూ ఉంది. జపాన్‌తో మన సంబంధాలు విలక్షణమైనవి. రెండు దేశాల సంబంధాలను అభివర్ణించ టానికి దౌత్యంలో కొన్ని విశేషణాలుంటాయి. సహజమైన, ప్రత్యేకమైన, విశ్వసనీయ మైన, అనివార్యమైన... వంటివి అందులో కొన్ని. జపాన్‌తో మన సంబంధాల స్థాయిని తెలియజేయటానికి చాలామంది దౌత్యనిపుణులు వీటిని ఉపయోగిస్తారు. కానీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నం. ఎంత మెరుగైన సంబంధాలున్నా అవి 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే' అన్న చందాన ఉన్నాయి. ఇరుదేశాలమధ్యా సుహృద్భావం ఉంది. వేరే దేశాలతో ఏర్పర్చుకునే సంబంధాలకుండే రాజకీయ పరిమితులు కూడా ఇక్కడ లేవు. చైనాతో ఇరు దేశాలకూ ఉండే సమస్యలవల్ల వాటి మధ్య సాన్నిహిత్యానికి అవకాశాలెక్కువ. కానీ ఆసంబంధాలు తగినంతగా ఎదగలేదు. ఇరు దేశాలమధ్యా వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పడి చాన్నాళ్లవుతున్నా వ్యాపార సంబంధాలు అంతంతమాత్రం. ద్వైపాక్షిక వాణిజ్యం 2,748 కోట్ల డాలర్లున్నా అందులో మన ఎగుమతుల విలువ కేవలం 600 కోట్ల డాలర్లు. మిగిలిందంతా జపాన్ నుంచి మనకొచ్చే దిగుమతుల వాటాయే. మన దేశానికి 1991 వరకూ జపాన్ అధికారిక అభివృద్ధి సాయం(ఓడీఏ) కింద ఆర్థిక సాయం అందించేది. ఢిల్లీ మెట్రో, ఈశాన్య రాష్ట్రాల సరుకు రవాణా కారిడార్ వంటి మౌలిక సదుపాయాల్లో జపాన్ ముద్ర ఉంది. కానీ పెట్టుబడులు పెట్టడంలో, వాణిజ్య విస్తరణ అంతంతమాత్రం. మన దేశంలో జపాన్ పెట్టుబడులు 4,000 కోట్ల డాలర్లు. కానీ తరచు లడాయివుండే చైనాలో దాని పెట్టుబడులు 13,000 కోట్ల డాలర్ల పైమాటే. చిన్న దేశం వియత్నాంలో కూడా జపాన్ 8,000 కోట్ల డాలర్ల మదుపు పెట్టింది. మన దేశంలో పనిచేస్తున్న జపాన్ సంస్థలు 1,400 మించవు. ఇందుకుభిన్నంగా థాయ్‌లాండ్‌లో జపాన్ సంస్థల సంఖ్య 6,000. మన మొత్తం వ్యాపార కార్యకలాపాల్లో జపాన్ కంపెనీల వాటా ఒక శాతం. అందులో కూడా ఆటోమొబైల్ వాటాయే అధికం. మన జనరిక్ మందులపై జపాన్‌లో అనేక రకాల ఆంక్షలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మన ఫార్మా రంగం ఎన్నో విజయాలు సాధిస్తున్నా అక్కడ సమస్యలు తప్పడం లేదు. ఇలాంటి అవరోధాలు అధిగమించగలిగితే ఇరు దేశాల సంబంధాలూ మరింత మెరుగైన స్థాయికి చేర తాయి. తకాయిచీ పర్యటన ఆ దిశగా మంచి ముందడు గని చెప్పుకోవచ్చు.

# మెడ వణుకుతోంది... కనీసం ఫోన్‌ను పట్టుకోలేకపోతున్నా!



ఆ యువతి తరచూ మెడ నొప్పి, చేతుల్లో బలం తగ్గిపోతున్న సమస్యతో డాక్టర్‌ను సంప్రదించింది. తన జీవనశైలి, రోజువారీ అలవాట్లు, ఉద్యోగ ఒత్తిడి, నిద్రపోయే భంగిమ.. ఇవన్నీ కారణాలేమోనని ఆమె ముందుగానే అనుకుంది. కానీ అన్ని వివరాలు విన్న తర్వాత డాక్టర్ చెప్పిన మాటలు ఆమెను ఆశ్చర్యంలో ముంచేశాయి. "అది సాధారణ అలసట కాదు... ఆమె శరీరం ఫోన్ ప్రభావానికి లోనవుతోంది" అనే వ్యాఖ్యతో అసలు సమస్యపై కొత్త చర్చ మొదలైంది. స్మార్ట్‌ఫోన్ వినియోగం ఇప్పుడు లింగ భేదానికి పరిమితం కాని సమస్యగా మారుతోందని నిపుణులు చెబుతున్నారు. గంటల తరబడి స్క్రీన్‌పై గడపడం వల్ల మెడపై ఒత్తిడి పెరగడం, భంగిమలో మార్పులు, చేతి బలం తగ్గడం వంటి లక్షణాలు యువతలో సాధారణంగా కనిపిస్తున్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా పని, చదువు, వినోదం అన్నీ డిజిటల్ పరికరాలపైనే ఆధారపడటం వల్ల ఈ ప్రభావం మరింత విస్తరిస్తోందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇది ఒక్కరి సమస్య కాదు... ఆధునిక జీవనశైలి కలిగిస్తున్న సామూహిక ఆరోగ్య సవాలుగా మారుతోందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు వంటి డిజిటల్ పరికరాలు మన శరీర ఆకృతినే నిశ్శబ్దంగా ప్రభావితం చేస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల మెడ వంగిపోవడం, చూపు బలహీనపడటం, చేతి బలం తగ్గడం, మోటార్ స్కిల్స్‌పై ప్రభావం వంటి సమస్యలు పెరుగుతున్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి.

పైగా ఈ మార్పులన్నింటినీ ఇప్పుడు నిపుణులు ఒక కొత్త పదంతో వివరిస్తున్నారు. అదే "ఫోన్ బాడీ ". అంటే.. ఫోన్ అధికంగా ఉపయోగించడం వల్ల శరీరంలో కనిపిస్తున్న మార్పులు, భంగిమలో వచ్చే మార్పుల సమాహారం అని దీని అర్థం. ఇది వైద్యపరంగా అధికారిక పదం కాకపోయినా.. ఆధునిక జీవనశైలి ప్రభావాన్ని వివరించేందుకు వాడుతున్నారు. బీబీసీ టెక్నాలజీ జర్నలిస్ట్ థామస్ జర్మైన్ తన తాజా వ్యాసంలో ఈ వివరాలను సమగ్రంగా వెల్లడించారు. అందులో నిపుణుల చెప్పిన వివరాల ప్రకారం సమస్య కేవలం "స్క్రీన్ టైమ్" మాత్రమే కాదు.. ఎక్కువ సమయం ఇంట్లో కూర్చొని ఫోన్, కంప్యూటర్‌లకు అతుక్కుపోవడం కూడా ప్రధాన కారణంగా మారుతోంది. ముఖ్యంగా పిల్లలు, యువతలో శారీరక చురుకుదనం తగ్గిపోవడం దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తోందని హెచ్చరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మయోపియా (దూరం చూపు బలహీనత) కేసులు వేగంగా పెరుగుతున్నాయి. అయితే దీని ప్రధాన కారణం ఫోన్‌ను దగ్గరగా చూడటం మాత్రమే కాదని, బయట సమయం తగ్గిపోవడమే ముఖ్య కారణమని నిపుణులు చెబుతున్నారు. సహజ కాంతి కళ్ల ఆరోగ్యానికి సహాయపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. మరోవైపు "టెక్ నెక్" అనే సమస్య కూడా వేగంగా పెరుగుతోంది. నిరంతరం తల వంచి ఫోన్ చూడటం వల్ల మెడపై తీవ్ర ఒత్తిడి పడుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తల వంచే కోణం పెరిగే కొద్దీ మెడపై పడే బరువు అనేక రెట్లు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని వల్ల నొప్పులు, కండరాల గట్టిపడటం మాత్రమే కాకుండా భవిష్యత్తులో పోశ్చర్ మార్పులు కూడా రావచ్చని డెర్మటాలజీ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక చేతి బలం విషయంలోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా యువతలో గ్రిప్ స్ట్రెంగ్త్ తగ్గుతున్నట్లు పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది కేవలం చేతుల బలహీనత మాత్రమే కాకుండా మొత్తం శారీరక ఆరోగ్య సూచికగా పరిగణించబడుతోంది. టెక్నాలజీ మోటార్ స్కిల్స్‌పైనా ప్రభావం చూపుతోందని పరిశోధకులు చెబుతున్నారు. ఫోన్‌పై స్వైప్ చేయడం, క్లిక్ చేయడం వంటి పనుల్లో నైపుణ్యం పెరుగుతున్నప్పటికీ, చేతి-మెదడు సమన్వయంపై దీర్ఘకాలిక ప్రభావం ఉండొచ్చని హెచ్చరిస్తున్నారు. అయితే నిపుణులు భయపడాల్సిన అవసరం లేదని సూచిస్తున్నారు. రోజూ కొంతసేపు ఫోన్‌కు విరామం ఇవ్వడం.. కొన్ని అలవాట్లు మార్చుకుంటే "ఫోన్ బాడీ" ప్రభావాలను గణనీయంగా తగ్గించుకోవచ్చు.

### 20--20--20 రూల్

ప్రతి 20 నిమిషాలకు ఒకసారి, 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును కనీసం 20 సెకన్లు చూడాలని సూచిస్తున్నారు. ఇది కంటి ఒత్తిడిని తగ్గిస్తుంది.

### మెడ పోశ్చర్‌పై దృష్టి

ఫోన్‌ను కిందకి వంచి చూడకుండా, కంటి లెవెల్‌లో ఉంచుకోవడం ద్వారా "టెక్ నెక్" ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

### స్క్రీన్ టైమ్ పరిమితి

రోజులో నిర్దిష్ట సమయాన్ని మాత్రమే ఫోన్ వినియోగానికి కేటాయించడం మంచిదని నిపుణుల సూచన. అవసరం లేని స్క్రోలింగ్ తగ్గించాలి.

### శారీరక కదలికలు తప్పనిసరి

ప్రతి గంటకోసారి లేచి నడవడం, స్ట్రెచింగ్ చేయడం వల్ల కండరాల గట్టిపడటం తగ్గుతుంది.

### గ్రిప్ - చేతి వ్యాయామాలు

బంతి పట్టుకోవడం, స్ట్రెస్ బాల్ వాడడం, చిన్న హ్యాండ్ ఎక్సర్‌సైజ్‌లు చేయడం చేతి బలం మెరుగుపరుస్తాయని చెబుతున్నారు.

### బయట గడిపే సమయం పెంచాలి

సహజ కాంతి కళ్ల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. రోజులో కనీసం కొంత సమయం బయట గడపడం మయోపియా ప్రమాదాన్ని తగ్గించగలదు.

### డిజిటల్ డీటాక్స్ అలవాటు

వారానికి ఒకసారి కొన్ని గంటలు ఫోన్ లేకుండా గడపడం మానసికంగా, శారీరకంగా ఉపశమనం ఇస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తం మీద, ఫోన్ ఇప్పుడు మన జీవితంలో భాగంగా మారినప్పటికీ, అది శరీరంపై నెమ్మదిగా కానీ స్పష్టంగా ప్రభావం చూపుతోందని తాజా పరిశోధనలు హెచ్చరిస్తున్నాయి. టెక్నాలజీని పూర్తిగా దూరం చేయలేకపోయినా, దాన్ని నియంత్రితంగా ఉపయోగించడం ద్వారా శరీరంపై దాని ప్రభావాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# కంటి సమస్యలు ఉన్నవారు తీసుకోవాల్సిన ఆహారాలు ఇవే.. వీటితో ఎన్నో ఉపయోగాలు..

కళ్లు పొడిబారడం (డ్రై ఐ సిండ్రోమ్) ప్రస్తుతం చాలా మందిలో కనిపిస్తున్న సాధారణ సమస్య. ఎక్కువసేపు కంప్యూటర్, మొబైల్ స్క్రీన్‌లను చూడటం, ఏసీ గదుల్లో ఎక్కువ సమయం గడపడం, వయస్సు పెరగడం, కొన్ని ఆరోగ్య సమస్యలు లేదా పోషకాల లోపం వంటి కారణాల వల్ల ఈ సమస్య తలెత్తుతుంది. దీనివల్ల కళ్లలో మంట, ఎర్రబడటం, మసకగా కనిపించడం, కనురెప్పలు అతుక్కుపోయినట్లు అనిపించడం వంటి ఇబ్బందులు ఎదురవుతాయి. అయితే కొన్ని సహజమైన చిట్కాలు, సరైన ఆహారపు అలవాట్లు ఈ సమస్య నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. కళ్ల ఆరోగ్యానికి విటమిన్ ఎ, విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం అవసరం. ముఖ్యంగా విటమిన్ ఎ కంటి ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. క్యారెట్, బొప్పాయి, మామిడి, పాలకూర వంటి ఆకుకూరలు, పసుపు, ఎరుపు, ఆకుపచ్చ రంగు కూరగాయలను ఆహారంలో చేర్చడం వల్ల అవసరమైన పోషకాలు అందుతాయి. అలాగే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల కళ్లలో సహజంగా కన్నీటి ఉత్పత్తి మెరుగుపడి పొడిబారడం తగ్గే అవకాశం ఉంటుంది.

### ఈ చిట్కాలను పాటించాలి..

కొబ్బరి నూనె కూడా డ్రై ఐ సమస్యలో కొంత ఉపశమనం కలిగిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, తేమను కాపాడే గుణాలు కళ్ల చుట్టూ ఉన్న చర్మాన్ని మృదువుగా ఉంచడంలో సహాయపడతాయి. రెండు నుంచి మూడు చుక్కల కొబ్బరి నూనెను కళ్ల చుట్టూ నెమ్మదిగా రెండు నుంచి మూడు నిమిషాలు మసాజ్ చేసి, చర్మం పూర్తిగా పీల్చుకునే వరకు వదిలేయాలి. అయితే నూనె నేరుగా కంట్లో పడకుండా జాగ్రత్త వహించాలి. కీరదోస ముక్కలను కళ్లపై ఉంచడం కూడా ఉపశమనం కలిగించే చిట్కాల్లో ఒకటి. చల్లగా ఉంచిన కీరదోస ముక్కలను 15 నిమిషాల పాటు కళ్లపై ఉంచితే మంట, దురద, ఎర్రదనం తగ్గడంలో సహాయపడుతుంది. కీరదోసలో ఉండే విటమిన్ ఎ కళ్లకు పోషణ అందించడంలో ఉపయోగపడుతుంది. రోజూ ఒక గిన్నె పెరుగు తినడం కూడా కళ్ల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పెరుగులో విటమిన్ డి, విటమిన్ బి, విటమిన్ ఎ వంటి పోషకాలు ఉండటంతో కళ్లకు అవసరమైన పోషణ అందించి పొడిబారడం వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.



### ఎక్కువ సేపు ఫోన్ లేదా కంప్యూటర్ చూస్తే..

కళ్లను తరచూ రెప్పవేయడం కూడా చాలా ముఖ్యమైన అలవాటు. రెప్పవేయడం వల్ల సహజంగా కన్నీటి పొర కంటి ఉపరితలంపై సమానంగా వ్యాపించి తేమను నిలబెడుతుంది. ముఖ్యంగా కంప్యూటర్ లేదా మొబైల్‌ను ఎక్కువసేపు ఉపయోగించే వారు ప్రతి కొద్ది నిమిషాలకు ఒకసారి రెప్పవేయడాన్ని అలవాటు చేసుకోవాలి. గోరువెచ్చని నీటిలో ముంచిన మెత్తని వస్త్రంతో కళ్లకు కాపడం పెట్టడం కూడా మంచి ఉపశమనం ఇస్తుంది. మెత్తని వస్త్రాన్ని గోరువెచ్చని నీటిలో ముంచి అదనపు నీటిని పిండి, కళ్లపై ఏడు నుంచి ఎనిమిది నిమిషాల పాటు ఉంచాలి. ఇలా చేయడం వల్ల కళ్ల చుట్టూ రక్తప్రసరణ మెరుగుపడి సహజమైన తేమ ఉత్పత్తికి దోహదపడుతుంది. అయితే కళ్లు పొడిబారడం ఎక్కువకాలం కొనసాగితే, తీవ్రమైన నొప్పి, చూపు తగ్గడం లేదా ఇతర అసాధారణ లక్షణాలు కనిపిస్తే ఇంటి చిట్కాలపై మాత్రమే ఆధారపడకుండా వెంటనే నేత్ర వైద్యుడిని సంప్రదించడం అవసరం.

# ఆరోగ్యంగా ఉండాలంటే మందులను మింగడమే కాదు, పోషకాహారం తీసుకోవడం కూడా ముఖ్యమే..



ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మందులతోపాటు ఆహారం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా కూరగాయల్లో ఉండే విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి అవసరమైన పోషకాలను అందించి అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. కొన్ని కూరగాయలను క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి వంటి అంశాలకు మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కాలేయంలో కొవ్వు పేరుకుపోయే ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు కాలీఫ్లవర్‌ను ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇందులో ఉండే ఇండోల్స్, గ్లూకోసినోలేట్స్ వంటి సమ్మేళనాలు కాలేయం సహజంగా వ్యర్థాలను తొలగించడంలో తోడ్పడి, కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

### బీట్‌రూట్, కాకరకాయ, పాలకూర..

రక్తపోటు ఉన్నవారికి బీట్‌రూట్ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే సహజ నైట్రేట్లు శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారి రక్తనాళాలను విస్తరించడంలో సహాయపడతాయి. దీంతో రక్తప్రసరణ మెరుగుపడి రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు కాకరకాయను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. ఇందులో ఉండే పోలీపెప్టైడ్-పీ, కారంటిన్ వంటి సమ్మేళనాలు సహజ ఇన్సులిన్ మాదిరిగా పనిచేసి గ్లూకోజ్ నియంత్రణకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో ఐరన్ లోపం ఉన్నవారికి పాలకూర మంచి ఎంపిక. ఇందులో ఐరన్‌తోపాటు ఫోలేట్ కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇవి ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి అవసరం. పాలకూరతోపాటు నిమ్మరసం వంటి విటమిన్ సి అధికంగా ఉండే పదార్థాలను తీసుకుంటే ఐరన్ శోషణ మరింత మెరుగుపడుతుంది.

### ముల్లంగి, క్యారెట్..

జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారికి ముల్లంగి ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే పీచుపదార్థం మలబద్ధకాన్ని తగ్గించి పేగుల పనితీరును మెరుగుపరుస్తుంది. అలాగే పిత్తరసం విడుదలను ప్రోత్సహించడం ద్వారా కొవ్వు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. కంటి ఆరోగ్యానికి క్యారెట్ ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే బీటా కెరోటిన్ శరీరంలో విటమిన్ ఎగా మారి కంటి చూపును కాపాడటంలో, కంటి ఉపరితలాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు క్యాప్సికమ్‌ను ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇందులో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఈ పోషకం తెల్ల రక్తకణాల ఉత్పత్తిని పెంచి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు శరీరానికి సహాయపడుతుంది.

### తోటకూర, ఉసిరి..

చర్మం కాంతివంతంగా ఉండేందుకు తోటకూర ఉపయోగపడుతుంది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటంతో ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించి చర్మానికి సహజమైన మెరుపును అందించడంలో తోడ్పడుతుంది. ఉసిరికాయను పోషకాహార నిపుణులు సూపర్‌ఫుడ్‌గా పేర్కొంటున్నారు. ఇందులో నారింజ రసం కంటే ఎన్నో రెట్లు ఎక్కువ విటమిన్ సి ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా జుట్టు, గుండె ఆరోగ్యం, జీవక్రియకు కూడా మేలు చేస్తుంది. అయితే ఈ కూరగాయలు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, ఇవి వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కావని గుర్తుంచుకోవాలి. ఇప్పటికే ఏదైనా వ్యాధికి చికిత్స పొందుతున్నవారు వైద్యుల సూచనల మేరకు మందులు కొనసాగిస్తూ, సమతుల్య ఆహారంలో భాగంగా ఈ కూరగాయలను చేర్చుకోవడం ఉత్తమమని నిపుణులు తెలియజేస్తున్నారు.

# 'ఏఐ'తో 'ఆట'లొద్దు

- మనుషులకంటే ఏఐ బాగా అర్థం చేసుకుంటుందనుకుంటున్న జనం
- ఏఐ టూల్స్‌ను ఉపయోగిస్తున్న 65 శాతం మంది భారతీయులు
- ఇది ప్రపంచ సగటు 31 శాతంతో పోలిస్తే రెండింతలకు పైగా ఎక్కువ
- చిన్నారుల్లో భారీగా పెరుగుతున్న ఏఐ వినియోగం
- పిల్లల్లో స్వయంగా ఆలోచించే శక్తి తగ్గిపోయే ప్రమాదం
- ఆందోళన కలిగిస్తున్న 'భారత్ సర్వే ఫర్ ఎడ్‌టెక్--2025' గణాంకాలు

అమరావతి: కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రపంచవ్యాప్తంగా విద్య, ఆరోగ్యం, సమాచార రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. మన దేశంలోనూ ఏఐ వినియోగం వేగంగా పెరుగుతోంది. మైక్రోసాఫ్ట్ గ్లోబల్ ఆన్‌లైన్ సేఫ్టీ సర్వే--2024 ప్రకారం భారతీయుల్లో 65 శాతం మంది జనరేటివ్ ఏఐ టూల్స్‌ను ఉపయోగిస్తున్నారు. ఇది ప్రపంచ సగటు 31 శాతంతో పోలిస్తే రెండింతలకంటే ఎక్కువ. విద్యార్థులకు పాఠాలు అర్థం చేసుకోవడం, సందేహాల నివృత్తి, కొత్త విషయాలు నేర్చుకోవడంలో ఏఐ ఉపయోగపడుతోంది. అదే సమయంలో పిల్లల మానసిక ఆరోగ్యం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత, గోప్యత వంటి అంశాలపై ప్రతికూల ప్రభావాలు చూపుతోంది. సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ నిర్వహించిన 'భారత్ సర్వే ఫర్ ఎడ్‌టెక్ 2025' అధ్యయనం తాజాగా ఈ విషయాన్ని వెల్లడించింది. అత్యంత ఆందోళనకర విషయం ఏమిటంటే, ముగ్గురిలో ఒకరు వారి వ్యక్తిగత సమస్యలు, భావోద్వేగాలను ఏఐతో పంచుకుంటున్నారు. ఏఐతో వ్యక్తిగత విషయాలు చర్చించిన వారిలో 25 శాతం మంది 'మనుషుల కంటే ఏఐ నన్ను బాగా అర్థం చేసుకుంటుంది' అని భావిస్తున్నారు.

### ఆలోచనా శక్తిపై ప్రభావం

ఇదే సర్వేలో మరో ఆందోళనకర అంశం బయటపడింది. ఏఐ గురించి తెలిసిన పిల్లల్లో 75 శాతం మంది ఏఐ పనితీరుపై అవగాహన లేక దాన్నొక సెర్చ్ ఇంజిన్‌లా భావిస్తున్నారు. అలాగే 46 శాతం కుటుంబాలు ఏఐ వల్ల తప్పుడు సమాచారం (మిస్‌ఇన్‌ఫర్మేషన్) వచ్చే ప్రధాన ప్రమాదమని పేర్కొన్నాయి. ఏఐ వెంటనే సమాధానాలు అందించడం వల్ల పిల్లలు స్వయంగా ఆలోచించడం, సమస్యలను విశ్లేషించడం, పరిష్కారాలు కనుగొనడం వంటి నైపుణ్యాలను కోల్పోయే ప్రమాదం ఉందని విద్యావేత్తలు హెచ్చరిస్తున్నారు. హోంవర్క్, ప్రాజెక్టులు, వ్యాసాలు అన్నింటికీ ఏఐపై ఆధారపడితే సృజనాత్మకత, పరిశోధనా దృక్పథం దెబ్బతినే అవకాశం ఉంది. యునిసెఫ్ నివేదికల ప్రకారం.. ఏఐ చాట్‌బాట్లతో ఎక్కువ సమయం గడిపే పిల్లల్లో ఒంటరితనం, భావోద్వేగ సంబంధాలు, సామాజిక సంబంధాలు తగ్గిపోవడం వంటి సమస్యలు కూడా తలెత్తవచ్చు.

### 'ఏఐ' రూపంలో కొత్త ముప్పు

ఏఐ అందించే సమాచారం ఎల్లప్పుడూ సరైనదే కావాల్సిన అవసరం లేదు. కొన్నిసార్లు వాస్తవాలకు విరుద్ధమైన లేదా తప్పుదారి పట్టించే సమాచారాన్ని కూడా అందించవచ్చు. చిన్నారులు దానిని నిజమని నమ్మే ప్రమాదం ఉంది. అలాగే వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, చాటింగ్ డేటా వంటి సమాచారాన్ని ఏఐ ప్లాట్‌ఫారమ్‌లలో పంచుకోవడం వల్ల గోప్యత సమస్యలు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా ఏఐ టెక్నాలజీతో డీప్‌ఫేక్ చిత్రాలు, వీడియోలు సృష్టించడం సులభమవుతోంది. అమెరికాలో నిర్వహించిన ఒక సర్వే ప్రకారం 33 శాతం మంది టీనేజర్లు వారి అనుమతి లేకుండా వారి ఫొటోలను ఉపయోగించి డీప్‌ఫేక్ చిత్రాలు రూపొందించారని తెలిపారు. అలాగే 54 శాతం మంది ఇలాంటి కంటెంట్‌ను అందుకున్నట్లు చెప్పారు. యూకేలో 8 నుంచి 12 సంవత్సరాల పిల్లల్లో దాదాపు 22 శాతం మంది ఏఐ టూల్స్‌ను ఉపయోగిస్తున్నట్లు అధ్యయనాలు వెల్లడించాయి. 40 శాతం కంటే ఎక్కువ మంది పిల్లలకు ఏఐ భద్రత గురించి తల్లిదండ్రులు ఎప్పుడూ వివరించలేదు. ఏఐ వాడే పిల్లల్లో 50 శాతం కంటే ఎక్కువ మంది ఆరోగ్యం లేదా శరీరానికి సంబంధించిన సలహాల కోసం చాట్‌బాట్లను ఆశ్రయిస్తున్నారు. ఆరుగురిలో ఒకరు (సుమారు 17 శాతం) ఏఐ ద్వారా అనుచిత కంటెంట్ చూశామని తెలిపారు. ఈ నేపథ్యంలో పిల్లల విద్య, మానసిక అభివృద్ధిపై ప్రభావం ఉంటుందనే ఆందోళనతో కొన్ని దేశాలు పాఠశాలల్లో ఏఐ వినియోగంపై నియంత్రణ విధించాలని భావిస్తున్నాయి. కానీ ఏఐను పూర్తిగా నిరోధించడం సాధ్యం కాదు. పిల్లలు దానిపై పూర్తిగా ఆధారపడకుండా, ఇతర మంచి విషయాలవైపు మళ్లేలా వారికి మార్గనిర్దేశం చేయాలి. అలాగే తప్పుడు సమాచారం, గోప్యత, డీప్‌ఫేక్ ముప్పుల గురించి అవగాహన కల్పించడం అవసరం. ఏఐ టెక్నాలజీ భవిష్యత్తును మార్చగల శక్తివంతమైన సాధనం. అయితే నియంత్రణ లేకుండా వినియోగిస్తే పిల్లలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది.

### భారత్ సర్వే ఫర్ ఎడ్‌టెక్--2025 అధ్యయనం ప్రకారం ఏఐ వినియోగం ఇలా..

జనరేటివ్ ఏఐ టూల్స్ వినియోగిస్తున్న విద్యార్థులు -- 35 శాతం
వీరిలో సందేహాల నివృత్తికి -- 73 శాతం
కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడానికి -- 48 శాతం
పరీక్షల సన్నద్ధతకు -- 32 శాతం

### అమెరికాలో కామన్‌సెన్స్ మీడియా 2026 అధ్యయనం ప్రకారం..

9 నుంచి 17 సంవత్సరాల పిల్లల్లో ఏఐ వినియోగిస్తున్న వారు -- 86 శాతం
వీరిలో నిత్యం ఏఐతో మమేకమయ్యే వారు -- 25 శాతం
ఏఐ కంపానియన్ చాట్‌బాట్ల ఉపయోగించే టీనేజర్లు -- 72 శాతం
రోజూ వాటితో మాట్లాడేవారు -- 13 శాతం




Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.